ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :266 20 గురువారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ



**ఖమ్మం,ఆగస్ట్19( ప్రజా వీక్షణం ):**

దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో బుధవారం అర్హులైన 12 మంది లబ్దిదారులకు వందశాతం సబ్సిడీపై త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దివ్యాం గులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ప్రమీల, ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం



- ప్రజలతో మమేకమే లక్ష్యంగా పీఏసీ సమావేశం

**నిజామాబాద్, ఆగస్టు 19 ( ప్రజా వీక్షణం ):**

జిల్లా కేంద్రంలోని దుబ్బలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పీఏసీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ...మిగతా 2 లో...



## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

- రైలు, రహదారి మౌలిక సదుపాయాలకు పెద్దపీట
- రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు ఆమోదం

**న్యూఢిల్లీ,ఆగస్ట్19( ప్రజా వీక్షణం ):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో రైలు, రహదారి మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేలా మొత్తం రూ.13,041 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

...మిగతా 2 లో...

## కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు..



- విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ
- దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందన్న ఖర్గే
- ప్రముఖ విద్యాసంస్థలన్నీ ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆరోపణ
- కేంద్రం నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపై నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శ

02

## టేబుల్‌పై డిఎంకె అవినీతి ఫైల్స్



- వాటిని అప్పడే తెరిచేలా చేయకండి
- తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు

**చెన్నై,ఆగస్ట్19( ప్రజా వీక్షణం ):**

ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళ నాడు అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు.

02

# వచ్చే ఎన్నికల్లో .... 117 సీట్లు మావే...



“ తెలంగాణలోని గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ గీత కార్మికుడికి పింఛను అందిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన సభలో ఆయన ఈ ప్రకటన చేశారు. గీత కార్మికుల జీవనోపాధిని కాపాడటం తమ ప్రభుత్వ బాధ్యత అని సీఎం స్పష్టం చేశారు. వారి ఉపాధిని పెంచేందుకు ప్రభుత్వ భూములు, కాలువ గట్ల వెంబడి ఈత, తాటి చెట్లను విరివిగా పెంచుతామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 5 లక్షల పరిహారం అందిస్తోందని గుర్తుచేశారు. ...మిగతా 2 లో... ”

- గీత కార్మికులకు పింఛన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి ప్రకటన
- వారి కోసం ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి చెట్ల పెంచుతామన్న సీఎం
- కేసీఆర్ సర్కార్ పిల్లల చదువులను విస్మరించిందని విమర్శలు
- హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారన్న ముఖ్యమంత్రి



## ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి..

- ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**ఖమ్మం,ఆగస్టు19( ప్రజా వీక్షణం ):**

గ్రామీణ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ పల్లెల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యట నలో భాగంగా కూసుమంచి మండలం క్యాంప్ కార్యాల యంలో అర్హులైన 12 మంది దివ్యాంగులకు వందశాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటార్ వాహనాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నాను. ...మిగతా 2 లో...

## ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

- బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలాలి
- వారి ఆదాయం పెంచడంలో భాగ స్వామ్యం కావాలి
- బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి సూచన




**హైదరాబాద్,ఆగస్టు 19( ప్రజా వీక్షణం ):**

అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. ...మిగతా 2 లో...

హరీష్ రావు, తలసాని శ్రీనివాస యాదవ్‌ల

## హౌజ్ అరెస్ట్...

- టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బిఆర్ఎస్ పిలుపు

**హైదరాబాద్,ఆగస్ట్19( ప్రజా వీక్షణం ):**

మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహ రించారు. సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ సందర్శనకు హరీశ్ రావు పిలుపునిచ్చిన నేప థ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు.

...మిగతా 2 లో...

GENERAL NEWS

2

20 గురువారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం దినపత్రిక

# ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

మొదటిపేజీ తరువాయి

రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. ఓ÷ూఓఇలకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు. అఉ÷ుఓ÷ూఇ కింద రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదించినట్లు వెల్లడించారు. రుణాల కోసం వ్యాపారులను పూచీకత్తు నిబంధనలతో ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా ప్రత్యేక బ్యాంకింగ్ వ్యూహాలను రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్' సిద్ధం చేయాలని అన్నారు. 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు. జనధన్ ఖాతాల్లో 19.13 లక్షల ఖాతాలు జీరో బ్యాలెన్స్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి గ్రామానికీ బ్యాంకింగ్ సేవలు అందేలా బిజినెస్ కరస్పాండెంట్లను మరింత క్రియాశీలం చేయాలని ఆదేశించారు.

# సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం

మొదటిపేజీ తరువాయి

పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నిజామాబాద్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, డీసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం, ప్రజలతో మమేకమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

# జానకి రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు

## --- పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు

చింతలపూడి ఆగష్టు 19(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ సీనియర్ నాయకురాలు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి అకాల మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి, విషాదానికి గురిచేసిందని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు అన్నారు. జానకి రెడ్డి కేవలం ఒక నాయకురాలిగా మాత్రమే కాకుండా, పార్టీ కోసం నిరంతరం శ్రమించిన నిబద్ధత కలిగిన సీనియర్ నాయకురాలని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలిచిన ఆత్మీయురాలని బాలరాజు కొనియాడారు. తన ఉప ఎన్నికల విజయాన్ని కాంక్షిస్తూ అహర్నిశలు శ్రమించి, ప్రతి క్షణం పార్టీ కోసం పనిచేసిన ఆమె సేవలను ఎప్పటికీ మరువలేమని ఆయన అన్నారు. పార్టీ కష్టకాలంలోనూ వెన్నంటి నిలిచి, పార్టీ బలోపేతానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. జానకి రెడ్డి మరణం వ్యక్తిగతంగా తనకు మాత్రమే కాకుండా, వైఎస్సార్‌సీపీ కుటుంబానికి, పార్టీ శ్రేణులకు తీరని లోటని, ఆమె లేని లోటును ఎవరూ భర్తీ చేయలేరని బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పట్ల ఆమెకున్న అంకితభావం, నిబద్ధత, చేసిన సేవలు ఎప్పటికీ పార్టీ శ్రేణుల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. ఈ సందర్భంగా జానకి రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు తెల్లం బాలరాజు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.





## హరీష్ రావు, తలసాని శ్రీనివాస యాదవ్‌ల

# హౌజ్ అరెస్ట్...

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే 2022 ఏప్రిల్ 26న ఒకేరోజు సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో మూడు సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణ పనులకు కేసీఆర్ శంకుస్థాపన చేశారు. యుద్ధప్రాతిపదికన పనులను పరుగులు పెట్టించారు. అసెంబ్లీ ఎన్నికల సమయానికి అంటే ఏడాది కాలంలోనే అన్ని దవాఖానల నిర్మాణ పనులు 60 శాతానికిపైగా పూర్తయ్యాయి. గత సంవత్సరమే మూడు సూపర్ స్పెషాలిటీ దవాఖానలు అందుబాటులోకి రావాల్సి ఉండగా, ప్రస్తుతం సనత్‌నగర్ టిమ్స్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి మౌలిక సదుపాయాలు కల్పించకుండానే హడావుడిగా ప్రారంభోత్సం చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్ రావు హాస్పిటల్ సందర్శనకు వెళ్తుండటంతో పోలీసులు అడ్డుకున్నారు. నత్‌నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది. అలాగే మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సనత్ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని బీఆర్ఎస్ హై కమాండ్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని తెలిపారు. వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే, అడ్డుకునేందుకు తమను హౌస్ అరెస్ట్‌లు, అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సనత్ నగర్, అమీర్‌పేట డివిజన్‌లకు చెందిన ముఖ్య నాయకులను పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేశారని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.





# టి. నర్సాపురం మండలంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పర్యటన

## -- ఘన స్వాగతం పలికిన పీఏసీఎస్ చైర్మన్ మరియు జనసేన మండల అధ్యక్షుడు అడపా నాగరాజు

టి. నర్సాపురం ఆగష్టు 19(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జిల్లా, పోలవరం నియోజకవర్గం పరిధిలోని టి. నర్సాపురం మండలంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మరియు ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు ఈరోజు పర్యటించారు. గ్రంథాలయాల తనిఖీలో భాగంగా ఆయన స్థానిక టి. నర్సాపురం గ్రామంలోని గ్రంథాలయాన్ని సందర్శించి, రికార్డులను, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం గ్రంథాలయ మెరుగుదలపై నిర్వాహకులకు పలు విలువైన సూచనలు అందజేయడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా టి. నర్సాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ అడపా నాగరాజు మరియు టి. నర్సాపురం గ్రామ అధ్యక్షులు పాలేటి సత్తిబాబు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు జిల్లా చైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలదండలు వేసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు అడపా నాగరాజు మాట్లాడుతూ, జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మరియు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి చైర్మన్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మండలంలోని గ్రంథాలయాన్ని సందర్శించి ఇక్కడి పరిస్థితులను పరిశీలించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వం గేదెలు, గొర్రెల పెంపకం వంటి కులవృత్తులను ప్రోత్సహించినట్టే చేసి, వారి పిల్లల చదువులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తమ ఇందిరమ్మ పాలనలో బహుజనుల పిల్లలు చదువుకుని డాక్టర్లు, లాయర్లు, ఐఏఎస్ అధికారులు కావాలని ప్రోత్సహిస్తున్నామని, ఇదే నిజమైన సామాజిక న్యాయమని పేర్కొన్నారు. కేసీఆర్ చేసింది కుటుంబ న్యాయం అయితే, తాను చేస్తోంది సామాజిక న్యాయం అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి కరవు రావాలని, రైతులు నష్టపోవాలని హరీశ్ రావు కర్ణాటక, తమిళనాడు వెళ్లి క్షుద్ర పూజలు చేస్తున్నారని విమర్శించారు. "క్షుద్ర పూజలు చేసే వారిని చెట్లకు కట్టేసి కొట్టాలి" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, గౌడ కులస్తులు తమకు పూర్తి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# టేబుల్‌పై డీఎంకె అవినీతి ఫైల్స్

మొదటిపేజీ తరువాయి

గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు..

మొదటిపేజీ తరువాయి

దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందని, ప్రముఖ విద్యాసంస్థలన్నీ క్రమంగా ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆయన ఆరోపించారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ పరీక్షల కుంభకోణాలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా యువత లేవనెత్తిన అసలైన సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారని ఖర్గే విమర్శించారు. యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ 'విద్య నుంచి ఉపాధి వరకు రోడ్‌మ్యాప్'ను రూపొందించాల్సి ఉందన్నారు. అలాగే అయోధ్య రామాలయం విరాళాల చోరీ వివాదంపై స్పందిస్తూ, నిధుల గోల్‌మాల్‌పై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులను జవాబుదారీ చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి

వీటిలో నాలుగు రైల్వే బహుళ మార్గాల ప్రాజెక్టులు కాగా, మరొకటి బిహార్‌లో రహదారి ప్రాజెక్టు. కేంద్ర కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్టాల్లో( రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి. ముఖ్యంగా గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.2,229 కోట్లతో గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఖరగ్‌పూర్-భద్రక్ 4వ లైన్‌కు రూ.3,352 కోట్లు, భద్రక్-హరిదాస్‌పూర్ 4వ లైన్‌కు రూ.1,583 కోట్లు, కటక్-పారాదీప్ 3, 4వ లైన్లకు రూ.2,286 కోట్లు కేటాయించార. రైల్వే ప్రాజెక్టులు పూర్తయితే సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. మొత్తం మీద సుమారు 1.3 కోట్ల టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి. లాగే బిహార్‌లోని ముజఫర్ పూర్-సీతామర్హి-సోన్‌బర్సా హైవే నిర్మాణానికి కూడా కాబినెట్ నుంచి ఆమోదం లభించింది. నాలుగు లైన్లతో నిర్మించే ఈ హైవేకు రూ.3,591 కోట్లు కేటాయించారు. ఈ రహదారి బిహార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు నేపాల్ సరిహద్దు వైపు రవాణా సౌకర్యాలను బలోపేతం చేయనుంది.

# ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి..

మొదటిపేజీ తరువాయి

రూ. 61.76 కోట్లతో ప్లలెగూడెంలో సీసీ, బీటీ రోడ్ల తో పాటు వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పల్లెగూడెంలో ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షల నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సభలో పింఛన్లు కావాలని అడిగిన మహిళలకు నెల 31వ తేదీలోగా అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# సంపాదకీయం

## సవాళ్లను స్వీకరిస్తేనే ప్రజలు ఆదరిస్తారు !

సవాళ్లను స్వీకరించకుండా..సమస్యలను పరిష్కరించకుండా ఎల్లకాలం పాలన సాగించడం సాధ్యం కాదు. ముఖ్యంగా ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకపోతే ప్రజలు నిరంతరాయంగా ఓటేస్తారని అనుకోవడం కూడా పొరపాటే. ఈ దేశంలో మహామహులను ఓడించిన చరిత్ర ఉంది. భారతీయ జనతాపార్టీ కూడా ఇప్పుడు అదే కోవలోకి వస్తుంది. ఇటీవల ఎర్రకోట మీదుగా ప్రధాని మోడీ చేసిన ప్రసంగంలో మహిళా రిజర్వేషన్ల గురించి ప్రస్తావించారు. దీనిపై ఎప్పుడో పార్లమెంట్ ఆమోదించినా, మళ్లీ ప్రధాని పదేపదే అదే విషయం ప్రస్తావిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పుడున్న 542 లోక్‌సభ సీట్లకు మహిళా రిజర్వేషన్లు ప్రకటిస్తే ఎవ్వరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. ఎందుకంటే ఒకే సమస్యలను పదేపదే ఎత్తి చూపడం ద్వారా ప్రజల్లో కూడా విసుగు తెప్పిస్తుంది. ఇకపోతే డీలిమిటేషన్ కూడా రాజకీయ లబ్ధికోసమే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ఈ క్రమంలో ఈ రెండు విషయాల్లో మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో గట్టెక్కించాలనుకున్న మోడీ ద్వయం వ్యూహం బెడిసి కొట్టిందనే చెప్పాలి. ఈ క్రమంలో త్వరలోనే యూపి, పంజాబ్ ఎన్నికలు రాబోతున్నాయి. ఇందుకోసమేనా అన్నట్లుగా బిజెపి కూడా కొత్త కార్యవర్గాన్ని ప్రకటించు కుంది. కొత్తగా కొందరిని పార్టీలోకి తీసుకున్నారు. పార్టీని బలోపేతం చేయడం ద్వారా ముందుకు సాగాలని బిజెపి చూస్తోందనడానికి ఈ కూర్పు నిదర్శనంగా చూడాలి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు, బంకీపూర్ సహా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక ఫలితాల తీరుతెన్నుల తర్వాత భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. అయితే ఇది చెప్పుకోదగ్గ రీతిలో లేదు. ఎందుకంటే ప్రజలు ఆశిస్తున్నది ఇది కాదు. వారు కోరుకుంటున్నది ఇలాంటి మార్పులు కావు. సమాజంలో వస్తున్న మార్పులపై స్పందించాల్సిన అవసరం ఉంది. దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువత, విద్యార్థుల్లో ఆలోచనలు మారుతున్నాయి. జన్ జడ్, యువతతో సంబంధాలను ఎలా మెరుగుపరుచు కోవాలన్న ఆలోచనలకు అనుగుణంగా బిజెపిలో మార్పు కనిపించడం లేదు. పన్నెండేళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం గురించి చర్చించడం లేదని అనిపిస్తోంది. ఎందుకంటే యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి. ఈ పన్నెండేళ్ల కాలంలో కేంద్రంలో మోదీ నాయకత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దేశంలో అనేకానేక సంస్కరణలు తీసుకుని వచ్చింది. మౌళికరంగంలో అనేక మార్పులు తెచ్చింది. దేశంలో అభివృద్ధిని పరుగులు పెట్టించింది. రోడ్డు, రైల్వే రంగాల్లో అనూహ్య మార్పులు వచ్చాయి. ఎన్నడూ ఊహించని విధంగా పురోభివృద్ధి కనిపిస్తోంది. అయితే విమానయానరంగం అందనంత ఎత్తులో ఉంది. తిరుపతికి వెళ్లాలంటే భయపడే స్థితలో విమాన టిక్కెట్ రేట్లు పెరిగాయి. విమయానయాన రంగాన్ని ప్రజలకు చేరువ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారు. ఇక అన్నింటికి మించి విద్యా,వైద్యరంగాలు నీరుగారి పోతున్నాయి. చదువుల, వైద్యం ప్రజలు భరించలేనంత భారంగా మారాయి. వీటిపై కేంద్రం దృష్టి పెట్టడం లేదు. విద్యార్థులు, యువజనుల ఆందోళనను పాలకులు పట్టించుకోవాలి. అలాకాకుండా అభిజిత్ దీప్కేకు ఆప్‌తో సంబంధాలు ఉన్నాయని వాదించడం సరికాదు. యువతలో వచ్చిన ఆందోళనలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. వారు ఏమి కోరుకుంటున్నారో అధ్యయనం చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతవరకు ఆత్మ విమర్శ చేసుకుంటున్నదన్నదే ముఖ్యం. కమలం పార్టీ బాగా విస్తరించిందని, తన కాళ్లమీద తాను నిలబడిందని, ప్రపంచంలో ఎవ్వరికీ లేని కార్యకర్తల బలం ఉందని విర్రవీగితే....ప్రజలు ఊదితే వచ్చే గాలిలో కొట్టుకు పోగలరు. పార్టీ వ్యూహరచన పుణ్యమా అని ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా 14 కోట్ల మంది సభ్యులతో అవతరించిన బీజేపీ నిజానికి పటిష్టంగానే ఉందని ఒప్పుకోక తప్పదు. ఎన్నికలను అవలీలగా గెలిచేందుకు ఒక భారీ యంత్రాంగాన్నే రూపొందించుకుంది. బీజేపీకి తిరుగులేకుండా చేసేందుకు ప్రత్యర్థి పార్టీలను నయానా భయానా వశపరుచు కోవడమో, తుత్తునియలు చేయడమో చేయగలిగింది. అయినా 2024 ఎన్నికల్లో కేవలం 240 సీట్లు మాత్రమే సాధించింది. దీంతో ఎన్‌డిఎ బలంతో మళ్లీ పగ్గాలు చేపట్టింది. నిజానికి ఇదే ఓ హెచ్చరికగా బిజెపి తీసుకోవాలి. అలా కాకుండా ప్రత్యర్థులను బలహీనపరిచి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తూ వస్తోంది. చివరకు బెంగాల్‌ను సైతం వశపరచుకుంది. తిరుగులేని శక్తిగా ఎదిగిన తర్వాత బీజేపీ అగ్ర నాయకత్వాన్ని ప్రశ్నించగల శక్తి పార్టీలో ఎవ్వరికీ లేకుండా పోయింది. మద్దతు ఇస్తున్న పార్టీల్లో టిడిపి సైతం ఎదిరించే స్థితిలో లేదు. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం, విద్యార్థుల నిరసన ఈ పరిణామాలపై ఆత్మావలోకనం చేసుకునేందుకు ఇదో మంచి అవకాశం. దశాబ్ద కాలానికి పైగా మోదీ ఒక రాజకీయ భావజాలాన్ని అనుసరిస్తున్నారు. ఇప్పుడు కొంచెం దానినుంచి బయటకు వచ్చి ఆత్మపరిశీలన చేసుకోవాలి. ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, పార్టీ జాతీయ అధ్యక్షుడితో సహా అన్ని నియామకాల విషయంలో మోడీ ద్వయం పెత్తనమే సాగుతోంది. ఇప్పుడు కొత్త కార్యవర్గ కూర్పులోనూ అదే కనిపిస్తోంది. అయితే ఇది చాలదని గుర్తించాలి. ప్రజలకు మంచి చేసుకోవడానికి ఇంకా మంచిపనులు అనేక చేయాలి. ధరలను అదుపు చేయడం మొదలు, నిరుద్యోగ యువతను ఉపాధి, ఉద్యోగాల బాట పట్టించడం ముఖ్యం.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన..







## అంగరంగ వైభవంగా ముగిసిన ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవ ఉత్సవాలు..

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజావిక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 9వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం అర్చకులు వేదమంత్రాలతో ఆలయ ప్రాంగణంలో యంత్ర ప్రతిష్టాపన చేసి తదుపరి ధ్వజస్తంభ ప్రతిష్టాపన చేయించారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత, మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, యంత్ర ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం తాము అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆమె తెలిపారు. తదుపరి ఎమ్మెల్యే సతీమణికి అలాగే మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డికి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి కి, శాలువా తో ఘనంగా సన్మానం చేశారు. తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు కన్నయ్య శెట్టి, జగదీష్ హరికాంత్, సాయిబాబా, కిషోర్, సుదర్శన్, లక్ష్మీనారాయణ, గిరి శంకర్, ఆంజనేయులు, నరసింహులు, ఈశ్వ ర్, రఘు,నరేష్, ఆర్యవైశ్య సంఘం మహిళలు, ఆలయఅర్చకులు హరి శంకర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# రూ.6.5 కోట్ల భారీ నిధులతో కొయ్యలగూడెంలో అభివృద్ధి పనులు:.....

## ఎంపీపీ గంజిమాల రామారావు

## కొయ్యలగూడెంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉత్కంఠభరితం!






కొయ్యలగూడెం, ఆగస్టు 19 (ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు గంటా శ్రీను, జాన్ డేవిడ్, మండల తహసీల్దార్ నాగరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కిరణ్ కుమార్, వివిధ శాఖల ప్రత్యేక అధికా రులు, పంచాయతీ కార్యదర్శులు (జీపీఎస్‌లు) పెద్ద సంఖ్యలో హాజర య్యారు.అలాగే ఈ సమావేశంలో ఎంపీపీ గంజిమాల రామారావు ప్రసంగిస్తూ.. తమ పాలకవర్గం హయాంలో సుమారు రూ. 6.5 కోట్ల (ఆరున్నర కోట్ల) భారీ నిధులతో మండలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అధికారుల సహకారంతో, ఎంపీటీసీ సభ్యుల సమన్వయంతో గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లు, మంచి నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. ప్రధానంగా మండల ప్రధాన కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రాధాన్యత క్రమంలో ఈ పనులు పూర్తి చేశామని, కొన్ని సెగ్మెంట్లలో మరిన్ని నిధులు ఖర్చు చేసి అభివృద్ధిని కొనసాగిస్తామని తెలిపారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో, పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు సహకారంతోనే ఇదంతా సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా ప్రజల సంక్షేమం కోసం అధికారులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం శ్రమిస్తున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రతి గ్రామంలో పేదల సంక్షేమానికి, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ధ్యేయంగా చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని వెల్లడించారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించడమే మన కర్తవ్యమని, ఇందుకు పూర్తి బాధ్యతతో పనిచేస్తామని తెలిపారు. ప్రజలకు కష్టమొస్తే ఆదుకునే బాధ్యత మనదేనని, నిరంతరం ప్రజలకు అండగా నిలబడే నాయకులే నిజమైన ప్రజాప్రతినిధులని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని, ప్రాంత అభివృద్ధి కోసం అధికారులతో కలిసి నిరంతరం శ్రమిస్తామని ఎంపీపీ రామారావు ధీమా వ్యక్తం చేశారు.

# వయ్యారిభామతో పశువుల ఆరోగ్యానికి ముప్పు






## వెటర్నరీ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ సమత

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 19

(ప్రజా వీక్షణం)

పార్థీనియం (వయ్యారిభామ) కలుపు మొక్కల వల్ల పశువులు, జీవులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వెటర్నరీ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సమత హెచ్చరించారు. పార్థీనియం నిర్మూలనపై రైతులు, విద్యార్థులు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో వయ్యారిభామ కలుపు మొక్కల వల్ల కలిగే అనర్థాలపై రైతులు, విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం బుధవారం నాలుగో రోజుకు చేరుకుంది. ముఖ్య అతిథి సమత మాట్లాడుతూ పార్థీనియం వల్ల పశువుల చర్మంపై దద్దుర్లు ఏర్పడటంతో పాటు, సమస్య తీవ్రతరమైతే చర్మం కాలినట్లుగా మారి ఊడిపోయే ప్రమాదం ఉందని వివరించారు. కేవీకే అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సి.హెచ్. కిరణ్‌కుమా ర్ మాట్లాడుతూ పార్థీనియం నిర్మూలనకు సామూహికంగా చర్యలు చేపట్టడమే సమర్థవంతమైన మార్గమని తెలిపారు. రైతులు, వ్యవసాయ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ పార్థీనియం దుష్ప్రభావాలు, నిర్మూలన పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కేవీకే సిబ్బంది, విద్యార్థులు కలిసి వ్యవసాయ క్షేత్ర పరిసరాల్లోని పార్థీనియం మొక్కలను తొలగించారు. తొలగించిన మొక్కలను కంపోస్టు తొట్టిలో వేసి సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.రమాదేవి, శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.దేవివరప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఇ.రేఖ, డాక్టర్ కె.అర్చన విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## పాత్తూరులో విషాదం.. కొండ్రు వసంత మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తీవ్ర సంతాపం!

ములకలపల్లి, ఆగస్టు 19:(ప్రజా వీక్షణం)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  ములకలపల్లి మండలం పాత్తూరు గ్రామానికి చెందిన కొండ్రు వసంత అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్వార్తను తెలుసుకున్న బూర్గంపహాడ్––అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే వసంత ఆకస్మిక మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ఆయన వెంటనే పాత్తూరులోని ఆమె నివాసానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు దివంగత వసంత పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మరణించిన వసంత కుటుంబ సభ్యులను నేరుగా పరామర్శించి, ఈ కష్ట సమయంలో వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి తాను అండగా ఉంటామని, వసంత ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ సంతాప కార్యక్రమంలో సర్పంచ్ కుంజా రవి, సోయం చిన్నారి, దుబ్బా బాబు, ఊకె ముక్తేశ్వరరావు, కొండ్రు భాస్కర్, శ్రీనివాస్ తదితర నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వసంతకు తుది నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## అగ్నిప్రమాద బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆర్థిక సహాయం

బాపట్ల : ఆగష్టు 19 ( ప్రజా వీక్షణం )

బాపట్ల మండలం కంకటపాలెం గ్రామ శివారులో కాలువ కట్టపై నివసిస్తున్న శ్రీను,పిచ్చయ్యలకు చెందిన పూరి గృహాలు ప్రమాదవశాత్తు సంభవించిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో బాధిత కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డుపై నిలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు బుధవారం అగ్నిప్రమాద బాధితులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు. బాధితులను ఆదుకునేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తులసురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు,సభ్యులు భీమా కోటేశ్వరరావు,పెద్దమల్లి శ్రీకాంత్,నరాలశెట్టి నాగరాజు, బండ్రెడ్డి అంకమ్మరావు, పులిపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల మార్కెట్ యార్డు వద్ద కారును ఢీ కొట్టిన ట్రాక్టర్

బాపట్ల : ఆగస్టు 19 ( ప్రజా వీక్షణం )





బాపట్ల మార్కెట్ యార్డు సమీపంలోని బైపాస్ రోడ్డుపైకి ఎక్కే క్రమంలో ఓ ట్రాక్టర్ అదుపుతప్పి నిస్సాన్ కారును ( ఏపీ39 హెచ్ కె 1879 ) ఢీకొట్టింది. ట్రాక్టర్ కారును డోర్ల వైపు ఢీకొంటూ వెళ్లడంతో కారు దెబ్బతిన్నట్లు తెలిసింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదని సమాచారం.బాపట్ల పట్టణ పరిధిలో ట్రాక్టర్లు,ఇతర భారీ వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా మార్కెట్ యార్డు, బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ప్రమాదాలపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధిక వేగంతో వెళ్లే ట్రాక్టర్లను నియంత్రించేందుకు ఆర్టీఓ, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.ట్రాక్టర్ డ్రైవర్లకు వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని బోర్ల రీఛార్జి ద్వారా చెరువులు నింపేందుకు సాగర్ నీటి విడుదల..





### ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజా వీక్షణం

ఉమ్మడి జిల్లాలోని మధ్యతర భారీ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టులో నీటి నిలువ తక్కువగా ఉన్నందుకు ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత ను దృష్టిలో పెట్టుకొని బోర్ల రీఛార్జి ద్వారా చెరువులను నింపేందు కుగాను సాగర్ నీటిని విడుదల చేయడం జరిగి ందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారము మండల పరిధిలోనికో యిల్ సాగర్ ప్రాజెక్ట్ నుండి కుడి, ఎడమ, కాలువల ద్వారా దిగువకు నీటిని ఎమ్మెల్యే పూజలు చేసి విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ కోయిల్ సాగర్ రిజర్వా యర్‌లో ప్రస్తుతం 0.9 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఇందులో తాగునీటి అవసరాల కోసం 0.6 టీఎంసీల నీటిని కేటాయించామని తెలిపారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధి లోని చెరువులను నింపడంతో పాటు బోర్లు రీచార్జ్ అయ్యేలా ఈ రోజు మొదటి విడతగా కాలువల ద్వారా నీటిని విడుదల చేశామని ఎమ్మెల్యే తెలిపారు. సాధారణంగా కాలువలకు నీటిని విడుదల చేయాలంటే రిజర్వా యర్‌లో కనీసం 1.5 టీఎంసీల నీరు ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని బోర్ల రీఛార్జ్, చెరువుల నింపుదలకు నీటిని విడుదల చేశామని తెలియజేశారు.నీళ్లు వస్తున్నాయనే ఉద్దేశంతో రైతులు కొత్తగా తుకాలు వేయవద్దని విజ్ఞప్తి చేశారు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆరుతడి పంటల వైపే రైతులు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే జిఎంఆర్ రైతులకు సూచించారు.అదేవిధంగా ప్రస్తుతం ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి రెండు మోటార్ల ద్వారా కోయిల్ సాగర్‌కు నీటిని తరలిస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల తర్వాత రిజర్వాయర్‌లో నీటి మట్టంఎంతమేర పెరిగిందో పరిశీలిం చి, అందుబాటులో ఉన్న నీటి ఆధారం గా సాధ్యమైనంత మేర రైతులకు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు, రైతులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత విద్యా బోధన..

### ఏ ఎం. ఓ దుంకుడు శ్రీనివాస్ ..

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజా వీక్షణం

దేవరకద్ర మండలం లోని జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశా లలో బుధవారం నిర్వహిస్తున్న కాంప్లె క్స్ సమావేశాలకు అకాడమిక్ జిల్లా మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్, సందర్శించారు. ఈ సమావే శాన్ని ఉద్దేశించిఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ సమావేశాలు ఉపాధ్యాయుల బోధన సరళీకృతం చేసుకోవడానికి వినూత్న బోధన లను పంచుకోవడానికి వేదికగా ఉండాలనిఆయన సూచించా రు. విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని , ప్రతి ఉపాధ్యాయుడు కంప్యూటర్, టాబ్,ఇఫ ప్ ప్యానెల్ బోర్డు లను ఉపయోగిం చేందుకు నేర్చుకోవాలనిఆయన సూచి ంచారు. దేవరకద్ర మండలంలోని పాఠశాలలు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తిం పు లభించాయనిఆయన సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సంవత్స రం ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశా లలలో విద్యార్థుల నమోదు బాగుందని , వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగ తులను నిర్వహించేం దుకు ఏర్పాట్ల జరుగుతు న్నాయని ఆయన సూచిం చారు.ఎన్ ఏ ఏ ఎస్ సర్వే ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాల ల కంటే మెరుగైన ఫలితాలు వచ్చా యని, పాఠశాలలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని గ్రామ గ్రూపులలో అందరికీ తెలిసే విధంగా ప్రచారం నిర్వహించుకోవాలని అది విద్యార్థుల నమోదు పెరగడానికి ఉపయోగపడు తుందనీఆయన తెలిపారు. దేవరకద్ర మండల విద్యాధికారి బలరాం, సమావే శాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ సమావే శాన్ని అందరూ సద్వినియోగం చేసుకో వాలని సమయపాలన పాటించి నేర్చు కున్న విషయాలను తరగతి గదుల్లో ప్రతిబింబించే విధంగా ఉపయోగిం చుకోవాలని సూచించారు . ఈ సమా వేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్,తో పా టు, మండల విద్యాధికారి బలరాం ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమే ష్ ,మండలంలోని అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు, సిఆర్పిలు పాల్గొన్నారు



# ఎన్ని రోజులైనా సరే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చేదాకా తమ పోరాటం ఆగదు..

### ఈనెల 24 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు బంద్..

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజావి క్షణం




ఆటో వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయకుంటే ఎన్ని రోజులైనా సరే కాంగ్రెస్ ప్రభుత్వం ది గి వచ్చేదాకా తమ పోరాటం ఆగదని అందుకు ఈనెల 24 నుంచి రాష్ట్రస్థాయిగా ఆటోలు బంద్ చేయడం జరుగుతు ందని ఆటో యూనియన్ వర్కర్స్ గౌర వ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ అన్నా రు. బుధవారం మండల కేంద్రంలో దేవరకద్ర నియోజకవర్గ ఆటో యూనియన్... ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగిం ది. తదుపరి సమావేశాన్ని నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీకాంత్ యాదవ్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ఆటో సంక్షేమ, బోర్డు 12 వేల రూ.ను తక్షణమే ఏర్పాటు చేయాలని అట్లాగే ఆర్టీసీ ఆటో ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని ఈనెల 24 లోపే ప్రభుత్వం దిగివచ్చి ఆటో యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యల ను పరిష్కరించాలని లేని యెడల రాష్ట్రంలో జరిగే పరిణామాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని నాయకులు హెచ్చరించారు. ఇంకా దొబ్బలి అంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రవాణా సౌకర్యా లు కల్పిస్తూ ఆర్టీసీ తర్వాత ఆటో రంగంలో లక్షలాదిమంది రవా ణా కల్పిస్తుంది కల్పిస్తుంది నిరుద్యోగులు అన్నారు. చదువుకున్న చదువులకు ఉపాధి దొరకక ఆటో రిక్షా అని కార్మి కులుగా జీవనము కొనసాగి స్తున్నారు. ఆర్టీసీ యాజమాన్యానికి ఏవి ఆటోలు ఇవ్వాలని ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలన్నారు ఆటో రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.కే రాము మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన. మహాలక్ష్మి స్కీం ఉచిత ఆర్టీసీ ప్రయాణం మహిళ లకు స్వాగతిస్తున్నాము మేము వ్యతిరేక త కాదుకానీ ఎలక్షన్లో మాకు ఇచ్చిన హామీలు మూడు సంవత్స రాలు గడు స్తున్న ఇప్పటివరకు పట్టించుకో వడం లేదు దయచేసి ఇప్పటికైనా మా ఆటో కార్మికులని గుర్తించి సంక్షేమ బోర్డు అలాగే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానన్న హామీని నెరవేరుస్తారని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి సం బంధించిన ఆటో డ్రైవర్లు పాల్గొ న్నారు.

# రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం: కోన రఘుపతి

**వ్యవసాయానికి ప్రత్యామ్నాయ ప్రణాళిక లేదు... తక్షణ ఆర్థిక సహాయం చేయాలి**

**మాజీ డిప్యూటీ స్పీకర్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రఘుపతి**

**రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

బాపట్ల : ఆగష్టు 19 ( ప్రజా వీక్షణం )

అసెంబ్లీలో విలువైన సభా సమయాన్ని వృధా చేస్తున్నారని, కానీ రైతాంగం, వ్యవసాయం గురించి ఇప్పటివరకు ఎటువంటి ప్రణాళిక లేదని మాజీ ఉప సభాపతి,బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి ఆరోపించారు. బుధవారం బాపట్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.....కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థలో ప్రత్యామ్నాయం చూపించకుండా కేవలం నష్ట పరిహారం ఇవ్వడంతో సరిపెడుతోంది. రైతును ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు? రైతు మీకు సంబంధించిన వాడు కాదా?" అని ప్రశ్నించారు.తక్షణ ఆర్థిక సహాయం చేయాలి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితి ఉందని, ప్రభుత్వం వెంటనే రైతులను, రైతు కూలీలను ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వ్యవస్థను నిలబెట్టడానికి, ఉద్ధరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతు ఉత్పత్తుల మీద ఆధారపడిన ఈ రాష్ట్రాన్ని కాపాడుకోవడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.ప్రతి ముఖ్యమంత్రి కూడా రైతుకు కనీసం ఒక పంట పండించేందుకు సహాయం చేయాల్సిందేనని తెలిపారు.లేకపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుంది" అని అన్నారు.కృష్ణా పరివాహక ప్రాంతంపై ప్రత్యేక దృష్టి కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న రైతుల పరిస్థితిని కూడా ప్రభుత్వం గుర్తించి, చివరి అవకాశం ఉన్నంత వరకు నీటిని అందుబాటులో ఉంచాలని కోరారు.ఎమర్జెన్సీని గుర్తించి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, లేకుంటే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.




# భావన్నారాయణ స్వామి ఆలయం దగ్గర గోస్వామి తులసిదాసు జయంతి

బాపట్ల : ఆగష్టు 19 ( ప్రజా వీక్షణం )

బుధవారం బాపట్ల పట్టణంలోని భావన్నారాయణ స్వామి గుడి దగ్గర గోస్వామి తులసీదాస్ జయంతి సందర్భంగా సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి సభ్యులు తో ఈరోజు అందరు చదువుకునే హనుమాన్ చాలీసా రాసిన మహానుభావుడు అని అందరు స్మరించుకున్నారు.రజని అందరికి గిఫ్ట్స్ అందచేశారు.



# ఇందిరమ్మ ఇంటి ని ప్రారంభించిన ఎమ్మెల్యే..

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజా విక్షణం

నియోజకవర్గ పరిధిలో చిన్నచింతకుంట మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలో బుధవారము స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదేంటి కల సహకారం అయిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల సౌకర్యం కోసం అంగన్వాడీ పాఠశాలకి సీలింగ్ ఫ్యాన్ అందజేసిన రజని

బాపట్ల : ఆగష్టు 19 ( ప్రజా వీక్షణం )

బుధవారం బాపట్ల జిల్లా లోని బాపట్ల మండలం అడవిపల్లె పాలెంలోని అంగన్వాడీ పాఠశాలలో బండ్రెడ్డి రజని గోగు ఉమామహేశ్వరీ రిక్వెస్ట్ మేరకు పిల్లల సౌకర్యం గా ఉండడానికి గాను సీలింగ్ ఫ్యాన్ అందచేసి పిల్లలకు స్నాక్స్ అందించటం జరిగింది.అలాగే ఒక బాబుకు రజని అక్షరాబ్యాసం చేయించారు.కొంత సమయం తల్లులతో కేటాయించి పిల్లల కు మంచి ఆరోగ్యం మరియు మంచి చదువు అందించాల్సిన బాధ్యత ఉంది అన్నారు.



# శివ పార్వతి కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి కవిత..

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజా విక్షణం

మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో 9వ వార్షికోత్సవ సందర్భంగా బుధవారము శిలా ధ్వజస్తంభము శివ పార్వతి కళ్యాణ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత, పాల్గొన్నారు. తదుపరి శివపార్వతులకు పూజలు చేసి అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరము ఆర్యవైశ్య సంఘం మహిళలు ఎమ్మెల్యే సతీమణి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డి, మండల ఆర్య సంఘం నాయకులు యువకులు మహిళలు అలాగే అర్చకులు పాల్గొన్నారు.





# హై కోర్ట్ న్యాయవాది రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ ను ఘనం గా సన్మానించిన బాపట్ల మాజీసైనికుల సంక్షేమ సంఘం సభ్యులు

బాపట్ల : ఆగష్టు 19 ( ప్రజా వీక్షణం )

హై కోర్ట్ న్యాయవాది రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ ను బాపట్ల మాజీసైనికుల సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం వారి కార్యాలయం లో ఘనం గా సన్మానించారు.బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం 32 వ వార్డు నరాలశెట్టి వారి పాలెం నివాసి బాపట్ల మాజీసైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎక్స్-సర్వీసెస్ లీగ్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ గత 12 సంవత్సరాలుగా మాజీసైనికులకు మరియు వారి కుటుంబస్తుల పెన్షన్ సమస్యలు, విద్య మరియు వైద్య సంక్షేమ పథకాలు, రికార్డ్స్ సంబంధిత సమస్యలు, మరియు అనేకమైన సమస్యలను పరిష్కరిస్తూ రాష్ట్రం లో గల 28 జిల్లాల త్రి దళ మాజీసైనికులకు అందిస్తున్న సేవలను బట్టి అనేక మంది మాజీసైనికుల జీవితాలలో కన్నీళ్లు తుడిచి ఆనందం నింపినందుకు కృతజ్ఞతతో అయన నూతనంగా హై కోర్ట్ న్యాయవాదిగా ప్రమాణం చేసి సివిల్, క్రిమినల్ మరియు ట్రిబ్యునల్ సంబంధిత సమస్యలను పరిష్కరించుటలో ఆ భగవంతుడు సమృద్ధిగా ఆశీర్వదించి మాజీసైనికుల సంక్షేమ విషయం లో ఒక దీప స్తంభంగా నిలబెట్టాడని ప్రగాఢమైన విశ్వాసంతో మరియు నమ్మకంతో అయన దంపతులను దుశ్శాలువా మరియు పుష్పగుచ్ఛముతో అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి నేతి మిఠాయిలు తినిపించారు. 2020 లో మాజీసైనికుల సమస్యలను గుర్తించి సరైన సమస్యల పరిష్కారం అందించే ఒక సంక్షేమ సంఘం స్థాపించి సుమారు 600 మంది సభ్యులకు సభ్యతం ఇచ్చి వారికీ సేవలందిచటంలో ఆయనకు ఆయనే సాటి అని ప్రశంసించారు. 28 జిల్లాల మాజీసైనికులకు మరియు వారి కుటుంబస్తులకు సేవలందించే విధంగా రాష్ట్ర సైనిక్ బోర్డు వారి అద్వర్యం లో అనంతపురం,శ్రీకాకుళం మరియు గుంటూరు జిల్లాలలో సుమారు 30 మందికి శిక్షణ ఇచ్చి తన సేవా భావం చాటుకున్నారని ఈ రోజున రాష్ట్రం లో గల మాజీసైనికుల గుండెల్లో అయన నిలిచిపోయారని సభ్యులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భగా వర ప్రసాద్ మాట్లాడుతూ మాజీసైనికుల సంక్షేమమే నాకు ప్రధానం, మాజీసైనికులు తమ సమస్యలను తన ధృష్ఠికి తెచ్చిన యెడల వాటిని పరిష్కరించటం లో నా వంతు నేను కృషి చేస్తానని తెలుపుతూ,తన మీద ఉన్న ప్రేమతో మరియు విశ్వాసంతో ఘనంగా సన్మానించిన సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పద్మ,ఎస్తేర్ చంద్రమణి, జయ చంద్ర, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.




# ఫోటోగ్రఫీ అనేది ఒక వృత్తి కాదు.. జ్ఞాపకాలను సజీవంగా నిలిపే ఒక అద్భుత కళ..

**ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం..**

దేవరకద్ర , ఆగస్టు 19 ప్రజా వీక్షణం

ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రము కాదు జ్ఞాపకాలను సజీవంగా నిలిపే ఒక అద్భుతమైన కళ, అని మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులు కుత్బు, అన్నారు. బుధవారము దేవరకద్ర మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ ట్రా గే జన్మదిన వేడుకలు సందర్భంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక రైల్వే గేట్ సమీపం వద్ద ఫోటోగ్రఫీ గుర్తున్న జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ... "ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, జ్ఞాపకాలను సజీవంగా నిలిపే ఒక అద్భుతమైన కళ. కెమెరా వెనుక నిలబడి ఎంతోమంది జీవితాల్లోని తీపి జ్ఞాపకాలను, చిరునవ్వులను బంధిస్తున్న ప్రతి ఫోటోగ్రాఫర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కళను, కళాకారులైన ఫోటోగ్రాఫర్లను సమాజం గౌరవించాలి" అనిఆయన పిలుపునిచ్చారు. తదుపరి వచ్చిన వారికి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, ఫోటోగ్రఫీ వైస్ ప్రెసిడెంట్ నరేందర్, కోశాధికారి శేఖర్ రెడ్డి, కుటుంబ భరోసా ఇన్చార్జి కే నారాయణ, జిల్లా ఇన్చార్జి పరమటి రవీందర్ రెడ్డి, బుచ్చన్న, ట్రెజరర్ ఫయాజ్, శాంతి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

**ఒకే ఒక్కడు.. రెండు దిక్కుల విధులు..**

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇన్కమ్ సర్టిఫికెట్లు ఆదాయం సర్టిఫికెట్లు చేసే కంప్యూటర్ ఆపరేటర్ లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న ఆపరేటర్లను ప్రభుత్వము ఇటీవల తొలగించింది. వారి స్థానంలో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రామకృష్ణారెడ్డికి తాత్కాలికంగా అధికారులు అప్పగించారు. ఇప్పుడు అదే రామకృష్ణారెడ్డికి ప్రభుత్వం భూభారతి ఆపరేటర్ గా నియమించింది. ఒకే ఒక్కడు రెండు దిక్కుల విధులు నిర్వహించాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నది. ఇన్కమ్ సర్టిఫికెట్లు ఆదాయం సర్టిఫికెట్ కు సంబంధించి ఒక కంప్యూటర్ వద్ద ఒక అధికారిని ప్రభుత్వం నియమించాలని ప్రజలు కోరుతున్నారు. అక్కడ అధికారి రాకపోవడం వల్ల ఇన్కమ్ సర్టిఫికెట్లు ఆదాయం సర్టిఫికెట్లు పొందేందుకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది అని ప్రజలు అంటున్నారు. అందుకు ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వెంటనే కొత్తవారిని ఏర్పాటు చేయాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.



# రైతుల ఆందోళన విషయంలో మాట్లాడే హక్కు వైసీపీ నాయకులకి లేదు

కర్లపాలెం ( బాపట్ల ) : ఆగష్టు 19 ( ప్రజా వీక్షణం )



రైతులు ఆందోళన విషయంలో మాట్లాడే హక్కు వైసిపి నాయకులు లేదండి మేమేదో గళం విప్పుతాం రైతుల కోసం పోరాడుతాం గత ప్రభుత్వంలో దాన్యం అమ్మిన డబ్బు లు ఆరు నెలలకి లేదా ఎనిమిది నెలలకి వచ్చేదండి మీరు రైతుల గురించి మాట్లాడుతు న్నారు.నిన్నటి వరకు మెగా డీఎస్సీ దగా చేశారు అని అన్నారు.ఈరోజు రైతుల ఆందోళన అని అంటున్నారు. మీరు చెప్పే మాయ మాటలు మీరు చేసే మోసాలుప్రజలందరూ వింటున్నా రు.మీరు ఏమి సాధించారు.ప్రెస్ మీట్ మూడు రోజులకు ఒక ప్రెస్ మీట్ పెట్టి మీ రాజకీయంలో లబ్ధి కోసం మీరు చేస్తున్న ప్రయత్నాలు ప్రజలందరికీ తెలుసు.అందరు గమనిస్తున్నారు.చింత చెట్టు సచ్చిన పులుపు చావలేదు అని పెద్దలు అంటారు, ఉదాహరణ వైసిపి నాయకులు చూస్తే సరిపోయింది.మీరు ఏమి సాధించాలని ప్రెస్ మీట్ లు పెడుతున్నారు.కూటమి ప్రభుత్వం రెండేళ్లన పాలన పూర్తి చేసుకుని ఒక విజినరీ నాయకుడుగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే హక్కు వైసిపి నాయకులకి లేదండి ఎందుకంటే రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వంలో ఒక్క రైతు కూడా పార తీసుకొని పొలానికి నీళ్లు పెట్టలేదండి అన్ని వర్షాలు మీదే పండించారు ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి అని మాజీ ఎంపీటీసీ గొర్రుముచ్చు మీరయ్య,టీడీపీ నాయకులు షేక్ సుభాని అన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి






## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ మధుమూర్తి,

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా వీక్షణం)**

విద్యార్థులు తమకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి సూచించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) లో 2026--27 విద్యా సంవత్సరానికి కొత్తగా ప్రవేశాలు పొందిన ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థులకు డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్ ఆధ్వర్యంలో ప్రాంగణంలోని.రవీంద్ర కళా భారతి ఆడిటోరియంలో బుధవారం ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఐటీ ఆంధ్రప్రదేశ్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలో ప్రవేశాలు పొందడం అంతిమ విజయంగా భావించకూడదని, నేర్చుకోవడం, ఎదగడం, బాధ్యతను స్వీకరించడం, సమాజానికి తోడ్పడడం వంటి అంశాలతో కూడిన ముఖ్యమైన ప్రయాణానికి ఆరంభమని తెలుసుకోవాలన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థి జీవితంలో మొదటి సంవత్సరం ఎంతో కీలకమైనదని చెప్పారు.విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలన్నారు. పరిశ్రమలు, ఉద్యోగ రంగంలో వేగంగా చోటుచేసుకుంటున్న మార్పులను ప్రస్తావించిన ఆయన, కొత్త ఉద్యోగాలు ఉద్భవిస్తుండగా ప్రస్తుత ఉద్యోగాల స్వరూపం కూడా మారుతుందన్నారు. విద్యార్థులు జీవితాంతం "నేర్చుకోవడం, నేర్చుకున్నదాన్ని విడిచిపెట్టడం, మళ్లీ కొత్తగా నేర్చుకోవడం" అనే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. విద్యా జ్ఞానం ఒక్కటే విద్యార్థులను సంపూర్ణంగా తీర్చిదిద్దలేదని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ప్రాయోగిక సామర్థ్యాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, జట్టు భావన, స్థైర్యం, బాధ్యత, సరైన వైఖరి కూడా అంతే ముఖ్యమని తెలిపారు.ఇంజినీరింగ్ అంటే కేవలం పాఠ్యాంశాలను చదవడం, డిగ్రీ పొందడం లేదా ఉద్యోగం సంపాదించడం మాత్రమే కాదని, సమస్యలను అర్థం చేసుకోవడం, జ్ఞానాన్ని అన్వయించడం, ప్రాయోగిక అనుభవాన్ని పొందడం, సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను అభివృద్ధి చేయడమని స్పష్టం చేశారు. విద్యార్థులు "నేను ఇది చదివాను" అనే స్థాయి నుంచి "నేను దీనిని ఉపయోగించగలను", చివరికి "ఈ జ్ఞానాన్ని ఉపయోగించి నేను ఏదైనా అభివృద్ధి చేయగలను" అనే స్థాయికి ఎదగాలని చెప్పారు. విద్యార్థులు వినయం, క్రమశిక్షణ, పట్టుదల, నైతిక ప్రవర్తన, బాధ్యత వంటి వాటిని కలిగి ఉండాలని సూచించారు. కమ్యూనికేషన్, పరస్పర సంబంధాల ప్రాముఖ్యతన ఆయన ప్రస్తావిస్తూ, విద్యార్థులు అర్థవంతమైన ప్రశ్నలు అడగాలని, సమూహ కార్యక్రమాలు, కలసి చదివే విధానాల్లో పాల్గొనాలని సూచించారు. ఇతరులతో నిరంతరం తమను తాము పోల్చుకోవద్దని, తమ గత పనితీరుతో ప్రస్తుత పనితీరును పోల్చుకుంటూ నిరంతర స్వీయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఆనందం, ఒత్తిడి మధ్య తేడాను వివరిస్తూ, కేవలం బాహ్య ఒత్తిడితో కాకుండా నేర్చుకోవడంపై సహజమైన ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. అదే సమయంలో విద్యార్థి జీవితంలోని కీలక దశలో తాత్కాలిక ఆకర్షణలకు లోనైతే భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించారు. దీర్ఘకాలిక విజయానికి కష్టపడి పనిచేయడం, నిరంతర సాధన, సమయపాలన, పట్టుదల, సమయాన్ని బాధ్యతాయుతంగా వినియోగించడం అవసరమన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ఎన్ఐటీ ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల నైపుణ్యం, ప్రయోగశాలలు, పరిశోధనా అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని చెప్పారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, రోబోటిక్స్, సెమీకండక్టర్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, వాటిలో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. విద్యార్థులు తమ నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్యా కాలమంతా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు సమర్థులైన, నైతిక విలువలు కలిగిన, బాధ్యతాయుతమైన, సామాజిక చైతన్యం కలిగిన ఇంజినీర్లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఎన్ఐటీ ఆంధ్రప్రదేశ్‌లోని పరిశోధన, ఆవిష్కరణల సంస్కృతిని సద్వినియోగం చేసుకొని, సంస్థకు, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకువచ్చే అర్థవంతమైన ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఎన్ఐటీ ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.వి. రమణరావు ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ దేశంలో 31వ ఎన్ఐటీగా స్థాపించబడిన ఈ సంస్థ విజయవంతంగా దశాబ్ద కాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుందని తెలిపారు. సంస్థలోని అధ్యాపకుల బలాన్ని ప్రస్తావిస్తూ, వారి జ్ఞానం, అనుభవం, మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఆధునిక సాంకేతికతలపై పట్టు సాదించాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని పేర్కొంటూ, అందుబాటులో ఉన్న సదుపాయాలను పూర్తిగా వినియోగించుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించారు. డీన్ అకడమిక్ డాక్టర్ ఎన్.జయరామ్ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాలాన్ని సద్వినియోగం చేసుకుంటే మనకు తెలియని ఎన్నో విషయాలను నేర్చుకోవచ్చని తెలిపారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను వాయిదా వేయకుండా దృఢ సంకల్పంతో సాధించే విద్యార్థులు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని వివరించారు. డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంస్థ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఇండక్షన్ కార్యక్రమం ఈనెల 28 వరకు కొనసాగనంది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, అసోసియేట్ డీన్లు, పలువురు విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# నామా నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన తాటి వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం : ఆగస్టు 19 ( ప్రజా వీక్షణం )**

బుధవారం కొత్తగూడెం పర్యటనకు విచ్చేసిన ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నామా నాగేశ్వరరావుని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై నాయకులతో చర్చించారు.ఈ కార్యక్రమం లో కాసాని చంద్రమోహన్,డాక్టర్ : భూక్యా ప్రసాద్,జుజ్జూరి శ్రీరాముర్తి, సుర వెంకటేశ్వర్లు, కూరమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం రామకృష్ణ,గుడవర్తి వెంకటేశ్వరావు గారు,మాజీ వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, వేముల హరీష్,వంకాయలపాటి బాబురావు, హన్మంత్ రావు,గాదె లింగయ్య,సత్తి నాగేశ్వరరావు,పూనెం సమ్మయ్య,వాసు,రణ్యా నాయక్ గారు,మిట్ల నర్సింహారావు సంకా కృపాకర్ గారు తదితరులు పాల్గొన్నారు.



# మునిసిపల్ టైగర్ వాక్" కార్యక్రమం ప్రారంభించిన తూర్పుగోదావరి జిల్లా నవతరం పార్టీ అధ్యక్షులు నందికోళ్ల రాజు.

**మండపేట : ఆగస్టు 19 ( ప్రజా వీక్షణం )**

మునిసిపల్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో నవతరం పార్టీ ఆధ్వర్యంలో రేపటి నుండి "మునిసిపల్ టైగర్ వాక్" అనే కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లా నవతరం పార్టీ అధ్యక్షులు నందికోళ్ల రాజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మద్దత్తు కొనసాగిస్తూనే మునిసిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధం అవుతున్నామని తెలిపారు.మునిసిపల్ కార్పొరేషన్లు 17, మునిసిపాలిటీలు 82,నగర పంచాయతీలు 24 చోట్ల నవతరం పార్టీ అభ్యర్థులు మేయర్లు, చైర్మన్లుగా బరిలోకి దిగుతారని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం తెలిపారని అన్నారు. ఇప్పటికే అభ్యర్థులు ఎంపిక ప్రారంభం అయిందని అన్నారు.పట్టణ ప్రాంతాల్లో సమస్యలు గుర్తించి పరిష్కారం కోసం కృషి చేసేందుకు"మునిసిపల్ టైగర్ వాక్"కార్యక్రమం నవతరం పార్టీ నుండి ప్రారంభించాం అని రాజు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతం 2 మునిసిపల్ కార్పొరేషన్లు,7 మునిసిపాలిటీలు,3 నగర పంచాయతీలు అయిన కాకినాడ,రాజమహేంద్రవరం, పిఠాపురం ,రామచంద్రాపురం,సామర్లకోట,తుని,అమలాపురం,మండపేట,పెద్దాపురం,పిఠాపురం, రామచంద్రాపురం,సామర్లకోట,గొల్లప్రోలు,ముమ్మిడివరం,ఏలేశ్వరం నుండి పోటీ చేస్తామని తెలిపారు.




# కృష్ణాపురం ప్రాథమిక పాఠశాలకు బంజారా భజరంగీ భేరి సంఘం చేయూత..

## రూ. 5వేల ఆర్థిక సాయం అందజేత!

**కృష్ణాపురం, ఆగస్ట్ 19:(ప్రజా వీక్షణం)**

స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం బంజారా భజరంగీ భేరి నాయకులు తమ ఉదారతను చాటుకున్నారు. పాఠశాల ప్రార్థనా సమయాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో విద్యార్థులకు ఎంతో అవసరమైన మైక్ సెట్ కొనుగోలు నిమిత్తం, సంఘం నాయకులు రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ మరియు ఉపాధ్యాయులు మొహిధన్‌లకు అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు జరభల చందా నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల సౌకర్యార్థమే తాము ఈ ఆర్థిక సాయాన్ని అందించామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి భూక్యా వేణుగోపాల్ మాట్లాడుతూ, చదువుకున్న వారే సమాజాన్ని మార్చగలరని, బాల్యం నుండే విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించి వారిని ఉన్నత స్థానాల్లో నిలపడమే లక్ష్యంగా తమ సంఘం పనిచేస్తుందని ఉద్ఘాటించారు. సోషల్ మీడియా మండల కన్వీనర్ లావుడియా నాగేంద్ర మాట్లాడుతూ, చదువుతో పాటు ఆటపాటల ద్వారా విద్యార్థులలో విజ్ఞానాన్ని, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడంలో ప్రాథమిక పాఠశాలలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. కోశాధికారి జరభల యుగంధర్ మాట్లాడుతూ, నేటి స్మార్ట్ యుగంలో పిల్లలు పట్టుదల, క్రమశిక్షణతో చదువుకుంటేనే అద్భుతమైన విజయాలను సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు లావుడియా కోటేశ్వరావు, ఇతర కమిటీ నాయకులు జరబల రామకృష్ణ, భూక్యా రామకృష్ణ, భూక్యా దుర్గరావు, లావుడియా దుర్గరావు, భూక్యా రాములు, జరబల రామకోటి తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆరుతడి పంటలపై మొగ్గు చూపాలి...





## కుడి,ఎడమ, కాల్వకు నీటిని విడుదల చేసినఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర ఆగస్టు 19 ప్రజా వీక్షణం**

రైతులు అరుతడి పంటలపైనే ఎక్కువ మొగ్గు చూపాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు.ఉమ్మడి జిల్లాలోని మధ్యతరహభారీ ప్రాజెక్టు అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద బుధవారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, కుడి, ఎడమ, కాలువలకు పూజలు చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నిలువ తక్కువగా ఉన్నందుకు ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని బోర్ల రీఛార్జి ద్వారా చెరువులను నింపేందు కుగానుసాగర్ నీటిని విడుదల చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. కోయిల్ సాగర్ రిజర్వాయ ర్‌లో ప్రస్తుతం 0.9 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, ఇందులో తాగునీటి అవసరాల కోసం 0.6 టీఎంసీల నీటిని కేటాయించామని తెలిపారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులను నింపడంతో పాటు బోర్లు రీచార్జ్ అయ్యేలా ఈ రోజు మొదటి విడతగా కాలువల ద్వారా నీటిని విడుదల చేశామని ఎమ్మెల్యే తెలిపారు. సాధారణంగా కాలువలకు నీటిని విడుదల చేయాలంటే రిజర్వాయర్‌లో కనీసం 1.5 టీఎంసీల నీరు ఉండాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని బోర్ల రీఛార్జ్, చెరువుల నింపుదలకు నీటిని విడుదల చేశామని తెలియజేశారు.నీళ్లు వస్తున్నాయనే ఉద్దేశంతో రైతులు కొత్తగా తుకాలు వేయవద్దని విజ్ఞప్తి చేశారు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆరుతడి పంటల వైపే రైతులు మొగ్గు చూపాలని ఎమ్మెల్యే జిఎంఆర్ రైతులకు సూచించారు.అదేవిధంగా ప్రస్తుతం ఉంద్యాల పంప్‌హౌస్ నుంచి రెండు మోటార్ల ద్వారా కోయిల్ సాగర్‌కు నీటిని తరలిస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల తర్వాత రిజర్వాయర్‌లో నీటి మట్టంఎంతమేర పెరిగిందో పరిశీలించి, అందుబాటులో ఉన్న నీటి ఆధారంగా సాధ్యమైనంత మేర రైతులకు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, ప్రాజెక్టు ఈఈ ఈ ప్రతాప్ సింగ్, తహసిల్దార్ మమ్మద్ హర్షద్,ఇరిగేషన్ అధికారులు, మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు, రైతులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
20 గురువారం ఆగస్టు 2026
7
www.prajaveekshanam.in

# ఏపీలో రాజకీయ వర్గాల్లో కలకలం: గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా వర్ల రామయ్య నియామకంపై హర్షం!

నందిగామ, ఆగస్టు 19 ( ప్రజా వీక్షణం )



ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రాంతంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. గవర్నర్ కోటాలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఎమ్మెల్సీగా ఎంపిక కావడం పట్ల పార్టీ శ్రేణుల్లో మరియు సామాజిక వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నియామకంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ కురగంటి రాంబాబు స్పందిస్తూ, వర్ల రామయ్యకు ఎమ్మెల్సీ పదవి దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, ఎస్సీ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని, ఆయన ఎస్సీల పక్షపాతి అని చెప్పకనే చెప్పారని కొనియాడారు. పార్టీకి ఎప్పటినుంచో అత్యంత విశ్వసనీయంగా సేవలందిస్తున్న వర్ల రామయ్య రాజకీయ అనుభవం ఎంతో విలువైనదని, ఆయనకు ఈ పదవి దక్కడం పట్ల టీడీపి నాయకులు, కార్యకర్తలు మరియు ఎస్సీ సామాజిక వర్గాల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టబోతున్న వర్ల రామయ్య భవిష్యత్తులో ఎస్సీల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో కృషి చేస్తారని కురగంటి రాంబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరు శాతం విజయమే లక్ష్యంగా పనిచేయాలి






## మిత్రపక్షాల అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాజ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 19 ( ప్రజా వీక్షణం )

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో నూరు శాతం విజయాన్ని సాధించేలా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) పిలుపునిచ్చారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ మిత్రపక్షాల అభ్యర్థుల విజయానికి కూడా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. తెదేపా నియోజకవర్గ సమావేశాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి తెదేపా అత్యంత ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీలకు అండగా నిలిచే పార్టీ అని బాబ్జి అన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీలు రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను కలుసుకుని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించాలని సూచించారు. ముందుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని హర్షిస్తూ స్వర్గీయ నందమూరి తారకరామారావు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, పరిమి రవికుమార్, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, శనగన శ్రీనివాస్ గౌడ్, దాట్ల జగన్నాథ రాజు, ముప్పిడి రమేష్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, బుద్దన ధనరాజ్, అడ్డగర్ల నరసింహారావు, కాకర్ల సుభద్ర, శ్రీరాముల విజయలక్ష్మి, కొల్లి రమావతి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు బిగ్ గుడ్‌న్యూస్:.... సుప్రీంకోర్టు కీలక తీర్పు!

## జర్నలిస్టులపై అక్రమ కేసులు చెల్లవు:... ప్రముఖ న్యాయవాది కొరగంటి రాంబాబు వెల్లడి

నందిగామ, ఆగస్టు 19 (ప్రజా వీక్షణం)



సమాచారాన్ని సేకరించి నిజాలను నిష్పక్షపాతంగా పరిశోధించి వాటిని వార్తలు లేదా కథనాల రూపంలో ప్రజ లకు అందించే వారిని జర్నలిస్టులు అం టారు. వీరు సమాజంలో జరుగుతున్న విషయాలను దృశ్య శ్రవణ లేదా ముద్రణ మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవే స్తుంటారు. ఉదాహరణకు దినపత్రికలు, మ్యాగజైన్లు, టీవీ, రేడియో, డిజిటల్ ఆన్‌లైన్ మాధ్యమాల్లో పనిచేస్తుంటారు. పెన్ను, వీడియో కెమెరా పట్టి రోజువారీ వార్తలు రాస్తున్న, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్న వారందరూ జర్నలిస్టులేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై కావాలనే కక్షతో రాజకీయ నాయకులు, అక్రమ సంపాదన దందాలు చేసేవారు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడేవారు... వారి యొక్క బాగోతాలను, నిజాలను నిర్భయంగా వార్తలు రాసినా, న్యూస్ ప్రసారాలు చేసినా, అటువంటి జర్నలిస్టులపై అక్రమ కేసులు ఇకపై చెల్లవని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. జర్నలిస్టుల సంఘాలలో సభ్యత్వం ఉన్నవారిపై ఏదైనా వివాదం తలెత్తితే, ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు ఏడు రోజుల్లో నిర్ణయం తీసుకునే హక్కు జర్నలిస్టు సంఘాలకే ఉంటుందని, వాటిని కాదని అక్రమ కేసులు పెట్టిన పోలీసులపై శాఖాపరమైన వేటు తప్పదని సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్లు ప్రముఖ న్యాయవాది కొరగంటి రాంబాబు వెల్లడించారు.

# 16.40 లక్షల డ్రగ్స్ స్వాధీనం







## 95.41 గ్రాముల ఎం డీ ఎం ఏ, 50 గ్రాముల ఓజీ ఖుష్ పట్టివేత

## ముగ్గురు డ్రగ్ పెడ్లర్ల అరెస్ట్.. 16 మంది వినియోగదారులు అదుపులోకి

హైదరాబాద్ : ఆగస్టు 19 (ప్రజా వీక్షణం )

డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలపై సైబరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ సైబరాబాద్ బృందాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ముగ్గురు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేశారు. వారి నుంచి 95.41 గ్రాముల ఎం డీ ఎం ఏ, 50 గ్రాముల ఓజీ ఖుష్ స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.16.40 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో డ్రగ్స్ వినియోగిస్తున్న 16 మందిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

### పబ్ రోడ్డులో తనిఖీలతో వెలుగులోకి..

ఆగస్టు 11న వట్టినాగులపల్లి కింగ్డమ్ పబ్ రోడ్డులో గచ్చిబౌలి పోలీసులు, ఎస్ఓటీ బృందాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్ పెడ్లర్ కొరిపెల్ల యశ్వంత్ సాయి షణ్ముఖ్‌ను 16 మంది వినియోగదారులతో కలిసి అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా వీణహీూను కేరళకు చెందిన మహ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్, బెంగళూరుకు చెందిన నవీనా కేడీ సరఫరా చేస్తున్నట్లు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.

### కేరళకు గాలింపు కోసం ప్రత్యేక బృందం

నిందితుల సమాచారంతో ప్రత్యేక పోలీసు బృందాలను కేరళ, బెంగళూరుకు పంపి గాలింపు చేపట్టారు. ఆగస్టు 18న కేరళలోని త్రిస్సూర్‌లో మహ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో యశ్వంత్‌కు 44.41 గ్రాముల వీణహీూ సరఫరా చేసినట్లు అతడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ డ్రగ్‌ను 'సామ్' అనే నైజీరియన్ వ్యక్తి నుంచి పొందినట్లు విచారణలో వెల్లడైందన్నారు.

### బెంగళూరులో మరో నిందితురాలు...

అదే రోజు బెంగళూరులోని బేగూర్‌లో నవీనా కేడీని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె నివాసంలో తనిఖీలు నిర్వహించగా 51 గ్రాముల వీణహీూ, 50 గ్రాముల ఓజీ ఖుష్ లభించినట్లు తెలిపారు. ఈ డ్రగ్‌ను కేరళకు చెందిన తన స్నేహితుడు అనేశ్వర్ నుంచి తీసుకున్నట్లు విచారణలో నవీనా వెల్లడించిందని పోలీసులు పేర్కొన్నారు.

### మొత్తం 145.41 గ్రాముల డ్రగ్స్..స్వాధీనం

ఈ ఆపరేషన్‌లో మొత్తంగా 95.41 గ్రాముల వీణహీూ, 50 గ్రాముల ఓజీ ఖుష్ , రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ సుమారు రూ.16.40 లక్షలు ఉంటుందని వెల్లడించారు.

### డ్రగ్స్‌పై కఠిన చర్యలు...తీసుకుంటాం

డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై సైబరాబాద్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని డీసీపీలు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు వెంటనే డయల్-100కు లేదా సైబరాబాద్ పోలీసుల వాట్సాప్ నంబర్ 8712663061కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్బంగా బాంబే స్టూడియో సునీల్ ను సన్మానించిన తిరువీధుల శంకర ప్రసాద్

బాపట్ల : ఆగష్టు 19 ( ప్రజా వీక్షణం )

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బాపట్ల సునీల్ ను మరియు ఫోటోగ్రాఫర్ సుబ్బయ్యను బుధవారం టీడీపీ రాష్ట్ర నాయకులు, జాతీయ యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర్ ప్రసాద్, వెంకటరావు లు శాలువా,పుష్ప గుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.....గత గుర్తులు, పూర్వీకుల యొక్క మధుర స్మృతులు, కాల గర్భంలో కలసిన పోకుండా ఎప్పటికి పురాతన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో గ్రాఫి అని,నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు, ఫొటో గ్రాఫర్లందరికి, ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.



# నందిగామలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన సదస్సు

## ప్రయాణికుల భద్రత ప్రథమ కర్తవ్యం: ఎల్ఈడీ లైట్లు, అధిక శబ్దంపై కఠిన హెచ్చరికలు

నందిగామ, ఆగస్టు 19 (ప్రజా వీక్షణం):



ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని రామన్నపేట రోడ్డులో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు (ఐపీఎస్) ఆదేశాలు మరియు నందిగామ పట్టణ సీఐ పి. శ్రీను పర్యవేక్షణలో ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ప్రయాణికులతో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, ఆటోల్లో ఎల్ఈడీ లైట్లు, అధిక శబ్దంతో టేప్ రికార్డర్లు ఉపయోగించవద్దని హెచ్చరించారు. అలాగే ఆటో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించి అధిక లోడుతో వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రయాణికులు మరియు ఇతర వాహనదారుల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొని నిబంధనలు పాటిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# నకిలీ వాట్సాప్‌తో కోటి కొట్టేశారు!








**యజమాని పేరుతో నకిలీ ప్రొఫైల్.. అకౌంటెంట్‌ను నమ్మించి రూ.1 కోటి బదిలీ**

**పది రోజుల్లోనే బాధితుడికి మొత్తం నగదు పునరుద్ధరణ.. నిందితుడి అరెస్ట్**

హైదరాబాద్ : ఆగస్టు 19 (ప్రజా వీక్షణం)

యజమాని పేరుతో నకిలీ వాట్సాప్ ప్రొఫైల్ సృష్టించి.. సంస్థలోని అకౌంటెంట్‌ను నమ్మించి ఏకంగా రూ.1 కోటి బదిలీ చేయించిన సైబర్ మోసాన్ని సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఛేదించారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన దీపక్ కుమార్ (37)ను అరెస్టు చేశారు. మోసపూరితంగా బదిలీ అయిన మొత్తం రూ.1 కోటిని పోలీసులు సకాలంలో సురక్షితం చేసి.. న్యాయపరమైన ప్రక్రియ ద్వారా మోసం జరిగిన పది రోజుల్లోనే బాధితుడికి పూర్తిగా తిరిగి అందించారు. ఈ వివరాలను సైబరాబాద్ పోలీసు కమిషనర్ డా. ఎం. రమేష్ వెల్లడించారు.

### యజమాని పేరుతో నకిలీ ఖాతా

ఆగస్టు 4న ఓ చీరల విక్రయ సంస్థలో పనిచేస్తున్న అకౌంటెంట్‌కు సంస్థ యజమాని పేరుతో రూపొందించిన నకిలీ వాట్సాప్ ఖాతా నుంచి ఆర్థిక లావాదేవీకి సంబంధించిన సందేశం వచ్చింది. ఆ సందేశం యజమానే పంపించారని నమ్మిన అకౌంటెంట్.. సంస్థకు చెందిన కరూర్ వైశ్య బ్యాంకు ఖాతా నుంచి రూ.1 కోటిని ఇండస్‌ఇండ్ బ్యాంకు ఖాతాకు బదిలీ చేశారు.మోసం జరిగినట్లు గుర్తించిన వెంటనే బాధితుడు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభించారు.

### మ్యూల్ ఖాతా ద్వారా నగదు మళ్లింపు

బ్యాంకు లావాదేవీలు, నగదు కదలికలు, ఇతర సాంకేతిక ఆధారాలను పోలీసులు విశ్లేషించారు. మోసపూరితంగా బదిలీ అయిన నగదు రాయల్ మోడా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో నిర్వహిస్తున్న సంస్థ ఖాతాలోకి వెళ్లినట్లు గుర్తించారు. ఈ ఖాతాను మోసపూరితంగా వచ్చిన నగదును ఇతర ఖాతాలకు తరలించేందుకు ఉపయోగిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

### లక్నోలో నిందితుడి అరెస్టు

దర్యాప్తులో లభించిన ఆధారాలతో నిందితుడి ఆచూకీని గుర్తించిన ప్రత్యేక పోలీసు బృందం.. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు వెళ్లి ఆగస్టు 8న దీపక్ కుమార్‌ను అరెస్టు చేసింది.అనంతరం లక్నోలోని సంబంధిత న్యాయస్థానంలో నిందితుడిని హాజరుపరిచి ప్రయాణ రిమాండ్ పొందారు. ఆ తర్వాత సైబరాబాద్‌కు తీసుకొచ్చి కూకట్‌పల్లిలోని తొమ్మిదో అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితుడిని న్యాయ నిర్బంధానికి పంపింది.

### పది రోజుల్లోనే కోటి పునరుద్ధరణ

పోలీసుల వేగవంతమైన చర్యలు, న్యాయస్థానం సకాలంలో జారీ చేసిన ఉత్తర్వులతో మోసపోయిన రూ.1 కోటిని సురక్షితం చేయగలిగామని సీపీ తెలిపారు.రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మార్గదర్శకత్వంలో.. కూకట్‌పల్లిలోని సంబంధిత న్యాయస్థానం మోసపోయిన నగదును సురక్షితం చేసి బాధితుడికి పునరుద్ధరించేందుకు అవసరమైన ఉత్తర్వులను ఒక్క రోజులోనే జారీ చేసిందని తెలిపారు.ఎదీంతో ఆగస్టు 14న.. మోసం జరిగిన పది రోజుల్లోనే రూ.1 కోటి మొత్తాన్ని బాధితుడికి పూర్తిగా పునరుద్ధరించినట్లు సీపీ వెల్లడించారు. చట్టబద్ధమైన న్యాయ ప్రక్రియకు అనుగుణంగానే నగదును బాధితుడికి తిరిగి అందించినట్లు తెలిపారు.

### ఇతర రాష్ట్రాల్లోనూ కేసుల లింకులు

జాతీయ సైబర్ నేరాల నివేదికల పోర్టల్ ద్వారా నిర్వహించిన తదుపరి విశ్లేషణలో.. నిందితుడి బ్యాంకు ఖాతాకు ఇతర రాష్ట్రాల్లో నమోదైన సైబర్ నేరాల కేసులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో మిగిలిన నిందితులను గుర్తించడం, వారి పాత్రలను నిర్ధారించడం, పూర్తి నగదు లావాదేవీల మార్గాన్ని గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.ఈ కేసును ఇన్‌స్పెక్టర్ ఎ. మన్మోహన్, ఎస్ఐ శ్రీనివాసులు మరియు వారి బృందం దర్యాప్తు చేశారు. సైబర్ నేరాల విభాగం సైబరాబాద్ డీసీపీ కె. పుష్ప మార్గదర్శకత్వంలో, సైబర్ నేరాల విభాగం సైబరాబాద్ ఏసీపీ ఎ. రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగింది.

### అధిక మొత్తాల బదిలీలపై అప్రమత్తంగా ఉండాలి

వాట్సాప్ సందేశాలు, వ్యక్తిగత చిత్రాలు, పేర్లను మాత్రమే ఆధారంగా చేసుకుని ఆర్థిక లావాదేవీలు చేయవద్దని సైబరాబాద్ పోలీసులు సూచించారు.అధిక మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని వచ్చే ప్రతి ఆర్థిక అభ్యర్థనను.. నగదు పంపే ముందు ప్రత్యామ్నాయ సమాచార మార్గం ద్వారా సంబంధిత వ్యక్తిని సంప్రదించి తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని తెలిపారు.వాట్సాప్ లేదా ఇతర సందేశ వేదికల ద్వారా వచ్చే తెలియని ఏపీకే ఫైళ్లు, అనుమానాస్పద దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవడం లేదా స్థాపించడం చేయవద్దని హెచ్చరించారు.

### మోసపోతే వెంటనే 1930కు ఫిర్యాదు

సైబర్ ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేయాలని పోలీసులు సూచించారు. అలాగే జాతీయ సైబర్ నేరాల నివేదికల పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే.. నగదు ఏ ఖాతాలో ఉందో త్వరగా గుర్తించి, దాన్ని సురక్షితం చేసే అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు.అత్యవసరంగా డబ్బు బదిలీ చేయాలంటూ వచ్చే సందేశాలను గుడ్డిగా నమ్మవద్దని.. నగదు బదిలీ చేసే ముందు సంబంధిత వ్యక్తిని స్వతంత్రంగా సంప్రదించి నిర్ధారించుకోవాలని సైబరాబాద్ పోలీసులు ప్రజలకు సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కర్రి నాగేశ్వరరావును పరామర్శించిన సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్

సారపాక ఆగష్టు 19(ప్రజా వీక్షణం)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ మరోసారి ప్రజలపై తన ఉన్నతమైన అభిమానాన్ని చాటుకున్నారు. సారపాక గ్రామంలోని గోదారమ్మ క్యాంపునకు చెందిన కర్రి నాగేశ్వరరావు నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న తర్వాత ప్రస్తుతం ఆయన ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ వెంటనే నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం ఎలా జరిగింది అనే వివరాలను నాగేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రస్తుతం ఆయన ఆరోగ్యం ఎలా ఉంది? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని యోగక్షేమాలు ఆరా తీశారు. డాక్టర్ల సలహా మేరకు పూర్తిగా కోలుకునే వరకు బాగా విశ్రాంతి తీసుకోవాలని, ఇకపై ప్రయాణాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ స్వయంగా తమ ఇంటికి వచ్చి పరామర్శించి, ధైర్యం చెప్పడం పట్ల కర్రి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు మల్లి కృష్ణ, కృష్ణ మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావుకు హైకోర్టులో భారీ ఊరట:..... కొట్టివేసిన పంజాగుట్ట పోలీసుల ఎఫ్ఐఆర్

**రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే తప్పుడు కేసు:....**

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు సోయం వీరభద్రం**

**కడిగిన ముత్యంలా బయటకొచ్చిన పినపాక మాజీ ఎమ్మెల్యే**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగష్టు 19(ప్రజా వీక్షణం)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కి తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన లైంగిక వేధింపుల కేసును గౌరవ తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.తనపై కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలో భాగంగానే రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసు నమోదు చేశారని రేగా కాంతారావు చేసిన వాదనతో హైకోర్టు పూర్తిగా ఏకీభవించింది. ఈ నేపథ్యంలో పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం క్వాష్ చేసింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం మాట్లాడుతూ.. అంతిమంగా న్యాయస్థానం గౌరవం నిలబెట్టిందని, ఎన్ని కుట్రలు పన్నినా నేడు కడిగిన ముత్యం వలె రేగా కాంతారావు బయటకు వచ్చారని అన్నారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుతో నిజమే గెలిచిందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డీ రఘురాం నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా వీక్షణం)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ వడ్డీ రఘురామ్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వడ్డీ రఘురామ్ నాయుడు వివరించారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీ కార్యకర్తల పరిస్థితి, ప్రజలతో పార్టీ శ్రేణుల సంబంధాలు, నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడంతో పాటు పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని జగన్ మోహన్ రెడ్డి సూచించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టనున్న కార్యక్రమాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, కార్యకర్తలకు అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వడ్డీ రఘురామ్ నాయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో చర్చించారు. ఈ భేటీ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేయాలని, ప్రజలకు అండగా నిలుస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్టు వివరించారు.



# కైకలూరులో "స్వచ్ఛ కైకలూరు" లక్ష్యంగా ముమ్మర పనులు.. అన్న క్యాంటిన్ వద్ద డ్రైనేజీ పూడికతీత పరిశీలన

కైకలూరు, ఆగస్టు 19:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం మరియు మౌలిక వసతులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటీ ఛైర్మన్, నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఊపొందాయి. ఆగస్టు నెల ఆఖరు నాటికి కైకలూరును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలనే సంకల్పంతో ఆయన అధికారులను అప్రమత్తం చేశారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పట్టణంలో మంచినీటి సరఫరా మెరుగుదల, పంటకాల్వల ప్రక్షాళన, వీధుల్లో చెత్త తొలగింపు మరియు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా శుభ్రపరచడం వంటి పనులు వేగంగా జరుగుతున్నాయి.అలాగే స్థానిక తాలూకా సెంటర్‌లోని "అన్న క్యాంటిన్" ప్రాంతంలో డ్రైనేజీ పూడిపోయి మురుగునీరు రోడ్డుపైకి రావడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని గుర్తించి వెంటనే స్పందించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు సొంత నిధులతో డ్రైనేజీ పూడికతీత పనులను ముమ్మరం చేయించారు.ఈ పనుల పరిశీలన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ), తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, యమ్.డి. జానీ, ఈవోపీఆర్డీవో అప్పారావు, గ్రామపంచాయతీ కార్యనిర్వాహక కార్యదర్శి ఫణి రాజకుమారి మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ పనులను అధికారులు, స్థానిక నాయకులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.



# సారపాక మేజర్ గ్రామపంచాయతీలో ప్రజా నాయకునిగా దూసుకుపోతున్న సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్

బూర్గంపాడు మండలం ఆగష్టు 19(ప్రజా వీక్షణం)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ సాధించిన ఘనవిజయం స్థానిక రాజకీయాల్లో ఓ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఆయనను ఒక 'ఫైర్ బ్రాండ్' అని, ఆయనకు ఆయనే సాటి అని ప్రజలు ముక్తకంఠంతో చాటి చెబుతున్నారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం, అనుభవం లేనప్పటికీ, ప్రజల మధ్య ఆయనకు ఉన్న అపారమైన అనురాగం, అప్యాయతలే ఈ తిరుగులేని విజయానికి పునాదిగా నిలిచాయి. ప్రజల ఆశీర్వాదాలే కొండంత అండగా మారగా, విద్యావంతుడు మరియు ధైర్యశాలి అయిన కిషోర్ శివరాం నాయక్ గ్రామాభివృద్ధికి బాటలు వేస్తున్న తీరుపై మేధావి వర్గాల నుండి ప్రశంసల జల్లు కురుస్తోంది. ఎన్నికల్లో గెలిచిన తర్వాత కుల, మత, రాజకీయాలకు అతీతంగా "అందరూ నావారే" అనే భావనతో ఆయన చేస్తున్న అభివృద్ధిని కొంతమంది ఓర్వలేక పోతున్నారు. ప్రజల మద్దతు లేని అటువంటి వ్యక్తులు పనికిమాలిన మాటలతో కాలం వెళ్లదీస్తూ, అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని, అటువంటి వారి పట్ల ప్రజలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు. కల్లబొల్లి మాటలతో పబ్బం గడుపుకోవాలని చూసే వారికి కాలమే తగిన సమాధానం చెబుతుందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. "అందరూ బాగుండాలి, అందులో మీరు ఉండాలి" అని ఆకాంక్షించే మంచి మనసున్న నాయకుడు కిషోర్ శివరాం నాయక్, తన అంకితభావంతో సారపాకను ప్రగతి పథంలోకి నడిపిస్తున్నారని ప్రజలు గర్వంగా చెబుతున్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
20 గురువారం ఆగస్టు 2026
9
www.prajaveekshanam.in

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రాథమిక విద్యకు పునాది...మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రాథమిక విద్యకు పునాది కాగజ్ నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ కాగజ్ నగర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ పెట్రోల్ పంప్ పాఠశాల లో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత స్థాయి పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశంలో కాగజ్ నగర్ మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో రిసోర్స్ పర్సన్స్ చెప్పే అంశాలను తరగతి గదిలో అమలు చేయాలని అన్నారు ఈ సమావేశంలో సమగ్ర శిక్ష సీఎంవో కె శ్రీనివాస్ మరియు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏ ప్రమీల ఎస్ వెంకట్రాజయ్య శ్రీ పర్ష చంద్రశేఖర్ మరియు రిపోర్ట్స్ పర్సన్స్ రమేష్, జిత్తు నాయక్, సింహాచలం శివానంద్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను నేరుగా ప్రజలే ఎన్నుకునే బిల్లుకు సంపూర్ణ మద్దతు

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా వీక్షణం)



మేయర్లు, మున్సిపల్ చైర్మన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునేలా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల 4వ సవరణ బిల్లుకు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంపూర్ణ మద్దతు తెలిపారు. శాసనసభలో బిల్లుపై బుధవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన నిర్ణయాధికారులని, స్థానిక సంస్థల నాయకత్వం కూడా ప్రజల ప్రత్యక్ష తీర్పుతోనే ఏర్పడాలని బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల ప్రత్యక్ష ఎన్నిక ద్వారా మేయర్లు, మున్సిపల్ చైర్మన్లపై జవాబుదారీతనం మరింత పెరుగుతుందని చెప్పారు. ప్రత్యక్ష ఎన్నికల విధానంతో పట్టణ పాలనలో పారదర్శకత బలపడటంతో పాటు ప్రజల భాగస్వామ్యం పెరుగుతుందని తెలిపారు. స్థిరమైన, సమర్థవంతమైన పాలనకు ఈ సవరణ బిల్లు మార్గం సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లును తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నూతన బిల్లు ద్వారా ప్రజా సేవ చేసేవారిని ప్రజలే నేరుగా ఎన్నుకోవచ్చని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## కంభంపాటి వెంకటేశ్వర రావుకి ఘనంగా శ్రద్ధాంజలి

### కంభంపాటి వెంకటేశ్వర రావు దశదిన కార్యక్రమంలో పాలుపంచుకున్న శీలం వెంకటేశ్వర రావు

బొర్రంపాలెం ఆగస్టు 19(ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా పరిధిలోని ప్రముఖ ప్రాంతమైన టి. నర్సాపురం మండలం, బొర్రంపాలెం గ్రామంలో దివంగత కంభంపాటి వెంకటేశ్వర రావు దశదిన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సంతాప కార్యక్రమంలో సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వర రావు స్వయంగా విచ్చేసి, దివంగత వెంకటేశ్వర రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ... సమాజంలో మంచి విలువలతో, అందరితో కలివిడిగా జీవించిన కంభంపాటి వెంకటేశ్వర రావు ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ స్మరణీయమని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.అనంతరం దివంగత వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించి, ఈ కష్టకాలంలో వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ప్రముఖులు, బంధుమిత్రులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని వెంకటేశ్వర రావు అశ్రు నివాళులు అర్పించారు.



## జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మిని మర్యాదపూర్వకంగా కలిసిన బాబ్జి

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా వీక్షణం)

భీమవరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మిని తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట సొసైటీ అధ్యక్షులు దాసరి అప్పన్న కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.



## బే ఆఫ్ బాపట్ల వెబ్సైట్ రూపకర్తకు హోప్ హాస్టల్ యాజమాన్యం ఘన సన్మానం

బాపట్ల : ఆగష్టు 19 ( ప్రజా వీక్షణం )

విద్యార్థి దశలో ఎదురయ్యే ప్రతి కష్టం ఒక పాఠమేనని, ఇతరులతో పోల్చుకోకుండా నిన్నటి తమతోనే నేడు పోటీ పడాలని బే ఆఫ్ బాపట్ల వెబ్సైట్ రూపకర్త విన్నకోట చాందిని శ్రీ అన్నారు. ప్రతిరోజూ కొంచెం ముందుకు సాగితే విజయం తప్పకుండా సొంతమవుతుందని ఆమె పేర్కొన్నారు. బుధవారం బాపట్ల పట్టణంలోని జగన్నాథపురం హోప్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విన్నకోట చాందిని శ్రీ పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. హోప్ హాస్టల్ యాజమాన్యం చాందిని శ్రీ ని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "కలలు కనండి.. వాటిని లక్ష్యంగా మార్చుకోండి.. కష్టపడి సాధించండి.. విజయాన్ని మీ సొంతం చేసుకోండి" అని విద్యార్థులకు సూచించారు. చిన్ననాటి నుంచే ప్రతి విద్యార్థి తనకు నచ్చిన రంగంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని తెలిపారు. ఆ లక్ష్యాన్ని చేరుకునే దిశగా నిరంతరం కృషి చేస్తూ, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని చాందిని శ్రీ విద్యార్థులకు సూచించారు. వైఫల్యాలకు భయపడకుండా వాటి నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ హాస్టల్ డైరెక్టర్, హోప్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గిడుగు హైజాక్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 19 (ప్రజా వీక్షణం న్యూస్)

హనుమకొండ: "సురక్షా కా తిరంగా" కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళా శాలలో సైబర్ క్రైమ్ అవేర్ నెస్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులు, వర్కిం గ్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా డిజి టల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్, రిమోట్ యాక్సెస్ యాప్, బ్యాంక్/ KYC అప్‌డేట్ మోసాలపై పోలీసులు అవ గాహన కల్పించారు. OTP, PIN, CVV, పాస్‌వర్డ్, బ్యాంకింగ్ వివరాలను ఎవ రికీ వెల్లడించవద్దని సూచిం చారు. అనుమానాస్పద లింకులు, కాల్స్‌కు స్పం దించవద్దని హెచ్చరిం చారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలని లేదా cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం సైబర్ అవేర్‌నెస్ క్విజ్ నిర్వహించారు. కార్య క్రమంలో SHO ఎం. వెంకటరమణ, CI రవికుమార్, SIలు శ్రావణి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.






## దేవాలయ కమిటీ అధ్యక్షుని సన్మానించిన కుటుంబ సభ్యులు..

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో తొమ్మిదవ వార్షికోత్సవం పూజా కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి అయినందుకు దేవాలయ కమిటీ అధ్యక్షుడు కన్నయ్య శెట్టి దంపతులను వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన కమిటీ సభ్యులందరికి కూడా అధ్యక్షుడు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్ దంపతులు, ఈశ్వర్ దంపతులు, రఘు దంపతులు, వారి అక్క చెల్లెలు, మరియు ఆల యఅర్చకులు పాల్గొన్నారు.



## పోలవరం నియోజకవర్గంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశం!

### గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతమే ధ్యేయంగా నాయకుల దిశానిర్దేశం - ప్రజల్లోకి సంక్షేమ పథకాలు తీసుకెళ్లాలని పిలుపు

పోలవరం, ఆగస్ట్ 19:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం, పోలవరం మండలం, పోలవరం పంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, కోలాహలంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ నాయకులపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో పార్టీని గ్రామ స్థాయిలో మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరిస్తూ, ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారి కష్టాన్ని గుర్తిస్తామని నాయకులు ఈ సందర్భంగా భరోసా కల్పించారు. నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించేలా రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మంగిన వెంకటరమణ, డోకుల నాగేశ్వరావు, ఆకుల రాజా, పాదం ప్రసాద్, చిన్నారి, కోడి శ్రీను, యడ్ల వినోద్, పిల్లి నాగరాజు, మాగంటి రాము, పోతుల శ్రీను, నల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వచ్చినట్లు స్థానిక నాయకులు తెలిపారు.





## పదవ వార్డులో దోమల నివారణ మందు ఏర్పాటు..

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజావి క్షణం

మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డ్ అయిన బల్సపల్లిలో బుధవారం రాత్రి అవార్డు కౌన్సిలర్ అరుణా చంద్రమౌళి సిబ్బంది ద్వారా వాడ వాడలో దోమల నివారణ మందు పిచికారి చేయించారు. దోమలు విపరీతంగా ఉండడం వల్ల డ్రైనేజ్ కాలవలో కూడా దోమల మందు పిచికారి చేయించారు.



# కన్నీటి పర్యంతమవుతున్న నిరుపేద కుటుంబం.. ఆదుకోవాలని విజ్ఞప్తి !

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం

మొండికుంటలో విషాదకర పరిస్థితులు

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కుమారుడు ..

లినరాల సమస్యతో మంచానపడ్డ తండ్రి

దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న

డేరంగుల అప్పారావు కుటుంబం

అశ్వాపురం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా):ఆగష్టు 19

(ప్రజా వీక్షణం)

ఒకవైపు కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన కుటుంబ పెద్ద.. మరోవైపు చేతికొచ్చి అండగా నిలవాల్సిన కొడుకు.. ఇద్దరూ ఒకేసారి అనారోగ్యంతో మంచానపడితే ఆ కుటుంబ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో వర్ణనాతీతం. సరిగ్గా ఇలాంటి దుర్భర పరిస్థితులే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామానికి చెందిన డేరంగుల అప్పారావు కుటుంబాన్ని కుదిపేస్తున్నాయి. మట్టి పని చేసుకుంటూ జీవనం సాగించే డేరంగుల అప్పారావు కుటుంబానికి, ఆయన కుమారుడు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ కొంతమేర ఆసరాగా నిలిచేవాడు. అయితే, విధి ఆ కుటుంబాన్ని తీవ్రంగా పరీక్షించింది. రెండు నెలల క్రితం జరిగిన ఒక బైక్ ప్రమాదంలో కుమారుడి కాలు విరిగిపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు. ఆ విషాదం నుంచి కోలుకోకముందే, కుటుంబ భారం మోస్తున్న తండ్రి అప్పారావుకు తీవ్ర అనారోగ్యం చుట్టుముట్టింది. ఆయన కాలులోని నరాల్లో రక్త ప్రసరణ నిలిచిపోవడంతో నడవలేని స్థితికి చేరుకున్నారు. రోజువారీ కూలీ పని చేస్తేనే కానీ పొట్ట నిండని ఆ నిరుపేద కుటుంబానికి, ప్రస్తుతం తండ్రి, కొడుకుల వైద్య ఖర్చులు తలకు మించిన భారంగా మారాయి. చేతిలో చిల్లిగవ్వ లేక, వైద్యం చేయించుకోలేక ఆ కుటుంబం పడుతున్న వేదన వర్ణనాతీతం. తిండికి కూడా గడ్డు పరిస్థితులు ఎదురవుతున్న వేళ, ఆపదలో ఉన్న ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. “మనిషి సంపాదించేది కేవలం డబ్బు కాదు.. ఆపదలో ఒక మనిషికి అండగా నిలిచిన మానవత్వమే నిజమైన సంపద. మన చేతి సహాయం చిన్నదైనా.. ఆ నిరుపేద కుటుంబానికి అది పెద్ద భరోసా కావచ్చు.” ఆపదలో ఉన్న డేరంగుల అప్పారావు కుటుంబాన్ని ఆదుకునేందుకు మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని గ్రామస్థులు, శ్రేయోభిలాషులు కోరుతున్నారు. మీరందరూ తలా ఒక చేయి వేస్తే ఆ కుటుంబానికి పునర్జన్మ ఇచ్చినట్లవుతుంది. దయచేసి సహాయం చేసేవారు వారు సంప్రదించవలసిన ఫోన్‌పే నంబర్: 9390783487 మీ చిన్న సాయం.. ఆ



నిరుపేద కుటుంబ జీవితంలో మళ్లీ ఆశల దీపాలను వెలిగించండి. రండి.. మనందరం కలిసొచ్చి మానవత్వాన్ని చాటుదాం!

# గిరిజనుల ఆత్మనిర్భరతే ధ్యేయంగా ... ప్రతి చేతికీ ఉపాధి అందిస్తూ... ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నం - ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

రెడ్డిగూడెం ఆగష్టు 19(ప్రజా వీక్షణం)

అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామం నందు చెస్ట్ ఎన్జీఓ మరియు నాబార్డ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రైబ్స్ ప్రాజెక్ట్ గిరిజన కుటుంబాలకు జీవనోపాధి సహాయం మరియు పత్రాల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని, స్థిరమైన జీవనోపాధి -- మెరుగైన రేపటి కోసం రూపొందించిన వివిధ రకాల యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 301 గిరిజన ప్రత్యక్ష లబ్ధిదారుల కుటుంబాలకు ఆత్మనిర్భరత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని చేపట్టాయని తెలిపారు. గిరిజనుల అభివృద్ధే ధ్యేయంగా మేకల పెంపకం, పాడి యూనిట్లు, కుట్టు మిషన్లు, కిరాణా మరియు పాన్ షాపులు, కౌజు పిట్టల పెంపకం, విస్తరాకులు/పత్రాల తయారీ, తేనెటీగల పెంపకం మరియు వెదురు వస్తువుల తయారీ వంటి విభిన్న జీవనోపాధి మార్గాలను అందించడం అభినందనీయమన్నారు. ఏ ఒక్క గిరిజన కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందుల వల్ల ఉపాధికి దూరం కాకూడదన్నదే తమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ ఉపాధి యూనిట్లు గిరిజనుల రోజువారీ ఆర్థిక జీవితాన్ని మెరుగుపరిచి, వారు సమాజంలో సొంత కాళ్ళపై నిలబడి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల సమగ్ర వికాసానికి, గిరిజనాభివృద్ధికి మేలు చేకూర్చే ఇలాంటి మరిన్ని వినూత్న సామాజిక మరియు ఆర్థిక సహాయ కార్యక్రమాలను నియోజకవర్గంలో నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, నాబార్డ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గిరిజన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆరోగ్య కార్యక్రమాల అమలు పక్కాగా ఉండాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 19 (ప్రజా వీక్షణం న్యూస్)

జాతీయ ఆరోగ్య కార్య క్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.అప్పయ్య సూచించారు. బుధవారం హసన్ పర్తి మండలం జయగిరి ఆయుష్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించిన ఆయన ఆరోగ్య కార్యక్రమా ల అమలు, టీకాల కార్యక్ర మాన్ని పరిశీలించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర భవనాన్ని గ్రామస్థు లతో కలిసి పరిశీలించారు. అనంతసాగర్ లో టీజీ ఎంఐడీసీ ఏఈ రత్నాకర్, సర్పంచ్, గ్రామస్థులతో కలిసి ఆరోగ్య కేంద్రం నిర్మా ణ పనులను పరిశీలించి, అక్కడ అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్ర మాలపై సమీక్ష నిర్వహిం చారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం భార్గవ్, అనంతసాగర్ సర్పంచ్ దయాకర్, వైద్యాధికారి డాక్టర్ మల్లేశ్, హెల్త్ సూపర్‌వైజర్ లచ్చు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 19 (ప్రజా వీక్షణం న్యూస్)

గ్రేటర్ వరంగల్ నగరాన్ని క్లీన్, గ్రీన్ సిటీగా మార్చేందు కు ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాల ని హనుమకొండ జిల్లా కలెక్టర్, +ఔవీజ ప్రత్యే కాధికారి చాహత్ బాజ్ పాయ్ సూచించారు. క్యాంపు కార్యాలయంలో ఘన వ్యర్థాల నిర్వహణపై మున్సిపల్ అధికారులు, ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్, ఐఐటీ మద్రాస్, శ్రీచర్ ఇన్‌స్టిట్యూ ట్ ప్రతినిధులతో ఆమె సమావేశమై సమీక్షించారు. ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేక రించి, ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. వచ్చే ఐదేళ్లలో +ఔవీజని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేం దుకు పరిశోధన, సాంకేతిక సహకారం అందించేందుకు సంస్థలు ముందుకు వచ్చి నట్లు తెలిపారు. సమావేశంలో +ఔవీజ కమిషనర్ వెంకన్న, సీఎం హెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీల హక్కుల పరిరక్షణే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

నందిగామ, ఆగస్టు 19:(ప్రజా వీక్షణం)

బీసీల హక్కులు, ఆత్మగౌరవం మరియు రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడటమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నందిగామలోని టీడీపీ బీసీ నేతలు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ కాలం నుంచి నేటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వరకు బీసీల అభ్యున్నతికి ఎప్పుడూ పెద్దపీట వేస్తున్నామని వారు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాలకు వారు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ, సాధికారత కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు నేడు సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని కొనియాడారు. బీసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ 34 శాతం రిజర్వేషన్ల అమలు దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలు బీసీల సాధికారతకు ఒక కీలక ముందడుగు అని వారు అభివర్ణించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని తీవ్రంగా మోసం చేశారని టీడీపీ నేతలు విమర్శించారు. నేడు టీడీపీ ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తోందని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బీసీలకు కొండంత అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీసీల ఆర్థిక, రాజకీయ సాధికారత కోసం మరిన్ని చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాసరి కార్పొరేషన్ డైరెక్టర్, స్థానిక టీడీపీ బీసీ నేతలు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 19 (ప్రజా వీక్షణం న్యూస్)

ఎస్ఐఆర్ ప్రక్రియను పక డ్బందీగా పూర్తి చేసి, అర్హత కలిగిన ప్రతి ఓటరు హక్కును పరిరక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశిం చారు. బుధవారం జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహిం చిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన ఎస్ఐఆర్ ప్రక్రియ పై సమీక్షించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీ య పార్టీల నుంచి వచ్చే క్లెయిమ్‌లు, అభ్యంతరాల ను నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ గుర్తించిన వారికి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, వారి వివరణలు, పత్రాలను పరిశీలించాలని ఆదేశించారు. హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ కేసులకు నోటీసులు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేసి నట్లు తెలిపారు. ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు చేపడుతున్నామ ని వివరించారు. సమావే శంలో ఆర్డీవోలు వెంకటేష్, వెంకన్న, ఎలక్షన్ సూపరిం టెండెంట్ జగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.






# క్యాన్సర్‌ను ముందే గుర్తిస్తే ప్రాణాలను కాపాడొచ్చు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 19 (ప్రజా వీక్షణం న్యూస్)

క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలం లో చికిత్స అందిస్తే మెరు గైన ఫలితాలు సాధించ వచ్చని వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు తెలి పారు. క్యాన్సర్‌పై అవగా హన, ముందస్తు గుర్తింపు లక్ష్యంగా బుధవారం ఆసు పత్రిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వ హించారు. ఈ సందర్భంగా డా. వేణుగోపాల్, డా. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అనుమానాస్పద లక్షణాల ను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాల ని సూచించారు. లక్షణాలు కనిపించక ముందే వయ స్సు, ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలి పారు. ఇప్పటివరకు నిర్వ హించిన ఉచిత స్క్రీనింగ్ సేవల ద్వారా 100 మందికి పైగా ప్రయోజనం పొందిన ట్లు ఆసుపత్రి వర్గాలు వెల్ల డించాయి. ప్రతి బుధవారం నిర్వహించే ఉచిత క్యాన్స ర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ హెడ్ సంపత్ గండ్ల కోరారు.



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

20 గురువారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in

# సీఎం రేవంత్ పై “కొండా సుస్మిత” ఘాటు వ్యాఖ్యలు

- పరకాల నియోజకవర్గంలో 'పచ్చ కాంగ్రెస్' నడుస్తోంది.. అచ్చ కాంగ్రెస్ కాదు
- కొండా మురళికి ఇచ్చిన ఎమ్మెల్సీ హామీ ఏమైంది?
- 80 ఏళ్ల వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఎలా ఇస్తారు?
- వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేస్తా.. 20 ఏళ్లు కొనసాగుతా
- కౌంటర్ ఇస్తే ఆధారాలతో అన్నీ బయటపెడతా
- కొండా సుస్మిత వ్యాఖ్యలతో పరకాల కాంగ్రెస్‌లో మళ్లీ రాజకీయ వేడి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 19 (ప్రజా వీక్షణం న్యూస్)**

మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా ఆమె కుమార్తె కొండా సుస్మిత పటేల్ చేసి న ఘాటు వ్యాఖ్యలు రాజ కీయంగా తీవ్ర చర్చకు దారి తీశాయి. ఏకంగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సుస్మిత చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి వరంగ ల్ జిల్లాలో రాజకీయ వేడి ని పెంచాయి. ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల ఎమ్మె ల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మరోసారి టికెట్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో.. పరకాల కాంగ్రెస్‌లో అంత ర్గత రాజకీయాలు మరో సారి తెరపైకి వచ్చాయి. ఈ క్రమంలో సుస్మిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం గా మారాయి. బుధవారం గీసుగొండ మండల కేంద్రం లో సురేఖ జన్మదిన వేడు కల్లో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో కొండా సుస్మిత పటేల్ మాట్లాడుతూ.. 80 ఏళ్లు దాటిన వ్యక్తికి ఎమ్మె ల్యే టికెట్ ఎలా ఇస్తారని సుస్మిత ప్రశ్నించారు. నిత్యం డైపర్ వేసుకుని తిరిగే వృద్ధుడికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం ఏమిటని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశా రు. ఒకవైపు జెన్–జీ తరాని కి రాజకీయ అవకాశాలు కల్పిస్తామని చెబుతూ.. మరోవైపు వృద్ధులకు టికెట్లు ఇవ్వడం ఏ విధాన మని ప్రశ్నించారు.

**కొండా మురళి ఎమ్మెల్సీ హామీ ఏమైంది?**

కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని గతంలో ఇచ్చిన హామీ ఏమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని సుస్మిత ప్రశ్నించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. పీసీసీ అధ్యక్ష పదవికి రేవంత్‌రెడ్డిని ప్రతిపాదిం చింది కొండా సురేఖేనని గుర్తు చేశారు. ఒక బీసీ బిడ్డకు ఎమ్మెల్సీ పదవి ఎందుకు ఇవ్వలేదో ప్రజల కు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో మైసమ్మ వద్ద ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు.

**'ముఖ్యమంత్రి అయితే కళ్లునెత్తికెక్కాయా?'**

ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్‌రెడ్డికి కళ్లు నెత్తికెక్కాయా అంటూ సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను ఎవరికీ భయపడనని స్పష్టం చేశారు. కొండా దంపతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమ ర్శించారు. మాటలు మార్చడం సరికాదని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు.



**'పరకాలలో గెలిచేది కొండా కుటుంబమే'**

ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే ఎందుకు ఇప్పుడే రాజీ నామా చేసి బరిలోకి దిగు దామని సుస్మిత సవాల్ విసిరారు. పరకాలలో ఎవరు గెలుస్తారో చూద్దా మన్నారు. రేవంత్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రె డ్డి లేదా వారి తరఫున ఎవరెన్ని ప్రచారాలు చేసినా పరకాల లో గెలిచేది కొండా కుటుం బమేనని ధీమా వ్యక్తం చేశారు. పరకాల ప్రజలే వారికి తగిన సమాధానం చెబుతారని అన్నారు.



**'నేనే ఎమ్మెల్యే అభ్యర్థిని'**

పరకాలలో తనకు ప్రజల మద్దతు ఉందని సుస్మిత తెలిపారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను రాజకీయాల్లోనూ రాణిస్తానని చెప్పారు. త్వరలో పరకాలలో ఇల్లు నిర్మించుకుంటానని వెల్ల డించారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధి స్తానని, మరో 20 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా కొన సాగుతానని ధీమా వ్యక్తం చేశారు.

**'పచ్చ కాంగ్రెస్'పై సంచలన వ్యాఖ్యలు**

కాంగ్రెస్‌లో 'అచ్చ కాంగ్రెస్' కంటే 'పచ్చ కాంగ్రెస్' ఎక్కువగా నడుస్తోందని సుస్మిత విమర్శించారు. అర్హతలు, ప్రజాబలం ఆధారంగా కాకుండా ఇతర కారణాలతో పదవులు, టికెట్లు కేటాయిస్తున్నారం టూ ఆరోపణలు చేశారు. తన వ్యాఖ్యలకు సీఎం కౌంటర్ ఇస్తే పరకాల ప్రెస్‌క్లబ్ లో కూర్చొని తన వద్ద ఉన్న అన్ని విషయాల ను ఆధారాలతో సహా బయటపెడతానని హెచ్చ రించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడికి సంబంధించిన ఓ షెల్ కంపెనీకి రూ.200 కోట్ల కాంట్రాక్టు ఎలా ఇచ్చారం టూ సుస్మిత ప్రశ్నించారు. తనకు కౌంటర్ ఇస్తే తన వద్ద ఉన్న సమాచారాన్ని ఆధారాలతో వెల్లడిస్తానని అన్నారు. ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఏమిటో ప్రజలకు వెల్లడించాలని కూడా డిమాండ్ చేశారు. కొండా సురేఖ జన్మదిన వేడుకల వేదికగా సుస్మిత చేసిన ఈ వ్యాఖ్యలు పర కాల కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలను మరోసారి తెరపైకి తెచ్చాయి. ముఖ్య మంత్రినే నేరుగా లక్ష్యంగా చేసుకుని ఆమె చేసిన ఘాటు వ్యాఖ్యలు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి.

# ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

**-నేడు భారత మాజీ ప్రధాని, భారత రత్న రాజీవ్ గాంధీ జయంతి**



రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారింది. స్థానిక సంస్థల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడా రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే... భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరియు ఫిరోజ్ గాంధీ ల పెద్ద కుమారుడు రాజీవ్ గాంధీ, భారతదేశ 7వ ప్రధానమంత్రి (గాంధీ – నెహ్రూ కుటుంబము నుండి మూడవ వాడు). 1984 , అక్టోబరు 31 న తల్లి మరణముతో ప్రధానమంత్రి అయిన రాజీవ్ 1989 , డిసెంబరు 2 న సాధారణ ఎన్నికలలో పరాజయము పొంది, రాజీనామా చేసే వరకు ప్రధానమంత్రిగా పనిచేశాడు. 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి అయిన అతి పిన్న వయస్కుడు. శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు(ఎల్.టి.టి.ఈ) చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు. 1944వ సంవత్సరంలో ఇందిరాగాంధీ – ఫిరోజ్‌గాంధీ దంపతులకు పెద్ద కుమారునిగా ఆగస్టు 20,1944న రాజీవ్ గాంధీ జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని డెహ్రాడూన్‌లో పూర్తి చేసిన రాజీవ్, ఉన్నత విద్యాభ్యాసం ఇంగ్లండ్‌లో పూర్తి చేశారు. తరువాతి కాలంలో తను అత్యంత అభిమానించే 'ఫ్లైయింగ్' రంగంలో శిక్షణ పొందిన రాజీవ్‌గాంధీ, ఇండియన్ ఎయిర్ లైన్స్‌లో పైల‌ట్‌గా తన ఉద్యోగజీవితాన్ని ప్రారంభించారు. ఇంగ్లండ్‌లో చదువుతున్న సమయంలోనే రాజీవ్ ఇటాలియన్ యువతి అయిన సోనియాను ప్రేమించడం, తరువాతి కాలంలో పెళ్ళి చేసుకోవడం జరిగింది. మొదట్లో ఇందిరాగాంధీ రాజకీయ వారసుడుగా సంజయ్‌గాంధీనే అని అందరూ భావించారు. అదే విధంగా రాజకీయ వ్యవహారాలలోనూ, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలలోనూ, పరిపాలనా వ్యవహారాలలోనూ సంజయ్‌గాంధీ జోక్యం అధికంగా వుండేది. రాజీవ్‌గాంధీ మాత్రం చిన్ననాటి నుండి రాజకీయాల పట్ల పెద్దగా ఆసక్తి కనబరచేవారు కాదు. అందుకే రాజీవ్ తనకిష్టమైన రంగంలో ప్రవేశించి పైలెట్‌గా ఉద్యోగం చేయనారంభించారు. 1980వ సంవత్సరంలో ఒక ప్రమాదంలో సంజయ్‌గాంధీ మరణించారు. దాంతో ఇందిరాగాంధీ రాజీవ్‌గాంధీని తన రాజకీయవారసునిగా చేయాలని భావించి రాజీవ్‌ను పరిపాలనా వ్యవహారాలలో తనకు తోడుగా వుండమని కోరడం జరిగింది. భార్య సోనియాగాంధీ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, తల్లి కోరిక మేరకు రాజీవ్‌గాంధీ రాజకీయరంగ ప్రవేశం చేశారు. 1984వ సంవత్సరం అక్టోబర్ నెలలో తన అంగరక్షకుల చేత ఇందిరా గాంధీ హత్య గావించబడడంతో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోవడంతో చాలాకాలంపాటు రాజకీయాలకు దూరంగా వుండటం, అనుభవం లేకపోవడం వంటి కారణాల వల్ల రాజీవ్‌గాంధీ ఎక్కువ కాలం పరిపాలన సాగించలేడని అందరూ భావించారు. కానీ, వారందరి నమ్మకాలను వమ్ము చేసే విధంగా రాజీవ్ పూర్తికాలం పదవిలో కొనసాగడమేకాక, పరిపాలనా పరంగా పలుమార్పులు తీసుకురావడమేకాక, ఆధునిక రీతికి తగ్గట్లుగా పాలించి అందరి అభిమానాన్ని చూరగొన్నారు రాజీవ్. భారతదేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అత్యంత పిన్నవయస్కునిగా చరిత్ర సృష్టించారు రాజీవ్‌గాంధీ. ఆధునిక శాస్త్ర, సాంకేతిక రంగాలలో సంభవిస్తున్న మార్పులకనుగుణంగా భారతదేశాన్ని ముం దుకు నడిపించిన సమర్థనాయకుడు రాజీవ్ గాంధీ. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగ ఆవశ్య కతను, భవిష్యత్తులో అది పోషించబోయే పాత్రను ముందుగానే ఊహించిన రాజీవ్ గాంధీలోని దార్శనికుడు, ఆ రంగానికి ప్రాధన్యమిచ్చాడు. కానీ, 'బోఫోర్స్' కంపెనీ నుండి ఆయుధాలు కొనడంలో భారీ అవకతవకలకు పాల్పడ్డారని అవినీతి ఆరోపణలు రాజీవ్‌గాంధీ ఎదుర్కోవడం వంటి కారణాల వల్ల 1989వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఎదుర్కోవలసి వచ్చింది. వి.పి.సింగ్ ప్రధానమంత్రిగా 'జనతాదళ్' ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ పూర్తికాలం కొనసాగలేకపోయింది. దాంతో 1991వ సంవత్సరం లో మళ్ళీ ఎన్నికలు రావడం జరిగింది. ఆ ఎన్నికల్లో రాజీవ్ గాంధీకి అనుకూల సూచనలు కనపడ్డాయి. 1991వ సంవత్సరం మే21వ తేదీన తమిళనాడులో 'శ్రీ పెరంబుదూర్' కు ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన రాజీవ్‌గాంధీ సభావేదికవైపుగా వెళుతుండగా ఎల్.టి.టి.ఈ 'ఆత్మాహుతిదళం' కు చెందిన మహిళ ఆయనకు దండ వేయడానికి వచ్చి బెల్టుబాంబు పేల్చడంతో రాజీవ్‌గాంధీ అక్కడికక్కడే మరణించారు. రాజీవ్ శరీరం ముక్కలు ముక్కలు కాగా, ఆయన కాలిబూటును బట్టి ఆయన శరీరాన్ని గుర్తించవలసి వచ్చింది. అంతకు ముందు రాజీవ్ ప్రధానిగావున్న సమయంలో శ్రీలంకలో ఎల్.టి.టి.ఈ తో పోరాటానికి భారతసైన్యాన్ని పంపడానికి వ్యతిరేకంగా ఎల్.టి.టి.ఈ టైగర్లు యీ విధంగా రాజీవ్‌గాంధీని హత్యచేసి పగ తీర్చుకున్నారు. రాజివ్ మరణాంతరం భారతదేశ విశిష్ట పురస్కారమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం 1991లో ప్రకటించింది. ఈయన వర్ధంతి రోజైన మే 21నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుంది.

# కొరివి రామన్నపాలెం శివారులో విషాదం.. పాముకాటుకు గురై గంటా మంగయ్య మృతి



**టి. నర్సాపురం ఆగస్టు 19(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టీ.నర్సాపురం పంచాయతీ పరిధిలోని కొరివి రామన్నపాలెం శివారు, బొల్లి గట్టుపై నివాసముంటున్న రాజ కోయ గిరిజన కుటుంబానికి చెందిన గంటా మంగయ్య (35) పాముకాటు కారణంగా విషాదకరంగా మృతి చెందారు. గత వారం రోజుల క్రితం బొల్లిగట్టు వద్ద ఉన్న పూరి గుడిసెలో నిద్రిస్తున్న సమయంలో ఆయనను రక్తపింజర విషపురుగు కాటు వేసింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను పలు ప్రభుత్వ వైద్యశాలల్లో చేర్పించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి ఆయన ఆకస్మికంగా తుదిశ్వాస విడిచారు.మృతునికి భార్య నాగమణి, ఇద్దరు కుమార్తెలు, ఒక సంవత్సరం వయస్సు గల కుమారుడు ఉన్నారు. కూలీనాలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే మంగయ్య మృతి చెందడంతో ఆ నిరుపేద కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. “ఈ చిన్న పిల్లలను ఎలా బ్రతికించుకోవాలి” అంటూ భార్య నాగమణి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు స్థానికులను తీవ్రంగా కలచివేసింది. ఎల్లప్పుడూ అందరితో స్నేహభావంగా మెలిగే మంగయ్య అకస్మిక మరణంతో రాజన్న కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.మంగయ్య మృతి వార్త తెలుసుకున్న పలువురు సామాజిక కార్యకర్తలు, గ్రామ పెద్దలు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి





నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయి రోడ్డున పడిన ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని పలువురు కోరారు. మంగయ్య కుటుంబాన్ని ఆదుకునేలా ప్రభుత్వం ఎక్స్–గ్రేషియా చెల్లించాలని, అలాగే ఆయన పిల్లలకు హాస్టల్ సౌకర్యంతో కూడిన ఉచిత విద్య, వైద్యం అందించేలా ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సంతాప కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు ఎస్ డి. నాసర్ పాషా, జోను బోయిన సాంబాబు, కొరివి శేషారావు, పింగుల మధు, తాడిగడప జయరాజు, కొరివి సత్యనారాయణ, జక్కుల సాంబయ్య, ఎన్. శ్రీను, బండారు సుబ్బారావు, కారుమంచి యేసుతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# ఓటిటిలోకి శ్రీనివాస మంగాపురం




తెలుగు సినీ పరిశ్రమలోకి సూపర్ స్టార్ కృష్ణ మూడో తరానికి చెందిన వారసుడిగా ఘనంగా అడుగుపెట్టారు జయకృష్ణ ఘట్టమనేని. దివంగత నటుడు రమేష్ బాబు తనయుడైన జయకృష్ణ హీరోగా, బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ నూతన నాయికగా టాలీవుడ్‌కు పరిచయమైన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ యాక్షన్ అండ్ రస్టిక్ డ్రామా ఇటీవలే థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించ బడుతోంది. అయితే ఈ సినిమా వచ్చి 20 రోజులు కూడా కాకముందే సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకున్నారు మేకర్స్. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఆగస్టు 20 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు అత్యంత కీలకమైన పాత్రలో నటించగా, కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ సంస్థ సమర్పించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ.




# టాక్సిక్ ..పెద్దల సినిమా మాత్రమే

## పిల్లలు చూడొద్దన్న నటుడు యశ్

సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'టాక్సిక్ యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా గురించి యశ్ మాట్లాడుతూ ఇది కేవలం పెద్దవాళ్ల సినిమా అని స్పష్టం చేశారు. పిల్లలు ఈ సినిమా చూడొద్దు. ఇది పెద్దల కోసం మాత్రమే తీశాం. ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాను. పెద్దలకు తప్పొప్పులు తెలుసు. వాళ్లు ఈ సినిమా నుంచి ఏం నేర్చుకోవాలో నిర్ణయించుకుంటారు. జీవితంలో ఏం చేయాలి, ఏం చేయకూడదనే విచక్షణ వారికి ఉంటుంది. అందుకే వాళ్ల కోసమే చాలా నిజాయతీగా ఈ చిత్రం రూపొందించాం' అని చెప్పారు. ఇందులోని అశ్లీల సన్నివేశాల గురించి యశ్ మాట్లాడారు. విమర్శలను తోసిపుచ్చారు. 'ఈ చిత్రం మిమ్మల్ని ఆలోచింపచేస్తుంది. కథ నిర్దిష్టమైన దిశకు చేరుకోవాలంటే ప్రతి పాత్రలోని వేర్వేరు పొరలను ఆవిష్కరించడం చాలా ముఖ్యం. ట్రైలర్, పాటలపై ఎన్నో విమర్శలు వచ్చాయి. అవి కేవలం రెండు పాత్రల మధ్య ప్రేమను ఆవిష్కరించే సన్నివేశాలు మాత్రమే. వాటిని అలా మాత్రమే చూడండి. గీతూ మోహన్‌దాస్ ఒక దర్శకురాలు.. మహిళలకు కూడా భావోద్వేగాలు పంచుకునే హక్కు ఉంటుంది. కేవలం పబ్లిసిటీ కోసం కాకుండా, కథలోని ప్రాధాన్యతను బట్టే ఆయా సన్నివేశాలు చిత్రీకరించాం' అని యశ్ అన్నారు.

# 24న మహాకాళి ఫస్ట్ గ్లింప్స్

**పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించిన 'హనుమాన్' చిత్రంతో 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'కు శ్రీకారం చుట్టిన టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు మరో భారీ విజువల్ వండర్‌కు సిద్ధమయ్యారు. పీవీసీయూ నుంచి వస్తున్న తన తదుపరి భారీ చిత్రం 'మహాకాళి' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా వెల్లడించారు మేకర్స్. 'ది ఎండ్ బిగిన్స్' అనే శక్తివంతమైన ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి ఆగస్టు 24న ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించాడు. ఇక ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ సృష్టికర్తగా వ్యవహరిస్తుం డగా, పూజ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్కే దుగ్గల్ సమర్పణలో రివాజ్ దుగ్గల్ ఈ చిత్రాన్ని ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్ ఖన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, భూమి శెట్టి ప్రధాన టైటిల్ పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు శ్రీయారెడ్డి, రోహిత్ సరాఫ్, ఖుష్బూ సుందర్, రాజేష్ బేడి, పోసాని మురళీ శర్మ, నాజర్, రజత్ కపూర్ వంటి ప్రముఖ తారాగణం ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. మైథలాజికల్ సూపర్‌హీరో జోనర్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ రఘు సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీనాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. హనుమాన్ సినిమాతో సూపర్‌హీరో కాన్సెప్ట్‌ను పరిచయం చేసిన ప్రశాంత్ వర్మ, 'మహాకాళి'తో ఏ స్థాయి విజువల్ ట్రీట్ ఇస్తారోనని సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.**







## అనుకున్న సమయానికే స్పిరిట్ విడుదల

### వాయిదా వార్తలను ఖండించిన టీమ్

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' సినిమా వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అనుకున్న సమయానికే సినిమా విడుదలవుతుందని స్పష్టం చేసింది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే అదే సమయానికి సల్మాన్ ఖాన్ – వంశీ పైడిపల్లి కాంబోలో రానున్న సినిమా కూడా ఉండడంతో స్పిరిట్ విడుదల వాయిదా పడుతుందంటూ ప్రచారం మొదలైంది. 'స్పిరిట్' షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయనేది ఆ వార్తల సారాంశం. తాజాగా వీటిపై టీమ్ స్పందించింది. 'స్పిరిట్ విడుదలకు సంబంధించి ఎలాంటి మార్పు లేదు. మేం కచ్చితంగా ప్రణాళిక ప్రకారమే ముందుకు వెళు _న్నాం. ఈ చిత్రాన్ని మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని క్లారిటీ ఇచ్చింది. ఈ మూవీలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

## రాకాలో హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్

అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ బ్జడెట్ మూవీ 'రాకా'. హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై మేకర్స్ గతేడాది నుంచి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన షూటింగ్ ప్రారంభం కానుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే, షారుక్ ఖాన్ కూడా 'రాకా'లో భాగమేనని టాక్. విల్ స్మిత్, షారుక్, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్‌లో వస్తే 'రాకా' భారీ సెన్సేషన్ మూవీ కావడం ఖాయమే. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చాయి. దీనిపై టీమ్ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో 2027లో విడుదల చేయనున్నారు.




Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com